PRGI Reg No -"APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి...

శుభోదయ

ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 81, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, సోమవారం - 11 - మే - 2026 , వెల రూ.5/-

## రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ప్రవేశాలు ఈ ఏడాది యథావిధిగా చేపట్టాలి




హైదరాబాద్: రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ప్రవేశాలు ఈ ఏడాది యథావిధిగా చేపట్టాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు అధికారులను ఆదేశించారు. అడ్మిషన్లకు సమయం తక్కువగా ఉండడం, ఇంటర్మీడియట్‌ను పాఠశాల విద్యలో విలీనం చేసే ప్రక్రియకు పలు సాంకేతిక సమస్యలు అడ్డుగా ఉండడంతో విద్యార్థుల ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా వెంటనే ప్రవేశాల ప్రక్రియను చేపట్టాలని సూచించారు. ఇంటర్మీడియట్ ను రద్దు చేసి సీబీఎస్ఈ తరహాలో 11, 12 తరగతులు నిర్వహించాలని, ఫలితంగా డ్రాపౌట్స్ సంఖ్య గణనీయంగా తగ్గుతుందని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. సీబీఎస్ఈతో పాటు మెజారిటీ రాష్ట్రాలు 11, 12 తరగతుల విధానాన్ని అనుసరిస్తున్నాయి.




### గ్రామ పంచాయతీల అభివృద్ధిలో ఏపీకి జాతీయ గుర్తింపు.. పవన్ కల్యాణ్ ప్రశంసలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జాతీయ స్థాయిలో మరో కీలక గుర్తింపు

ఈ విజయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశాం

## తమిళనాడులో మిత్రుడికి కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచింది: ప్రధాని మోదీ

దశాబ్దాల పాటు మిత్రపక్షంగా ఉన్న డీఎంకేను వదిలేసిందని వ్యాఖ్య

డీఎంకేతో పొత్తు వల్ల కాంగ్రెస్ ఎన్నోసార్లు సంక్షోభాల నుంచి బయటపడిందని వ్యాఖ్య

రాజకీయ ఉనికి కోసం కాంగ్రెస్ ఎంతటి నీచ రాజకీయానికైనా దిగజారుతుందని ఆగ్రహం




# సీఎం చంద్రబాబు ఇంటికి ప్రధాని మోదీ.. పలు కీలక అంశాలపై చర్చ

హైదరాబాదులో మోదీ పర్యటన

జూబ్లీహిల్స్ లో చంద్రబాబు నివాసానికి వెళ్లిన మోదీ

ప్రధానికి సాదర స్వాగతం పలికిన చంద్రబాబు, లోకేష్



హైదరాబాద్,: ప్రధానమంత్రి నరేంద్రమోదీ హైదరాబాద్‌లో పర్యటిస్తున్నారు. తన పర్యటనలో భాగంగా జూబ్లీహిల్స్‌లోని ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు నివాసానికి మోదీ వెళ్లారు. ప్రధాని స్వయంగా తమ ఇంటికి రావడాన్ని చంద్రబాబు కుటుంబం ప్రత్యేక సందర్భంగా భావిస్తోంది. ఈ సందర్భంగా ప్రధానికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రధాని రాకను గురించి చంద్రబాబు ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసి తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. మోదీ పర్యటన రాజకీయంగా, వ్యక్తిగతంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటికే అనేక సందర్భాల్లో సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ప్రధాని మోదీతో సమావేశమైనప్పటికీ.. ఇరువురూ దీనిని ఓ గొప్ప సందర్భంగా చూస్తున్నట్లు పార్టీవర్గాలు చెబుతున్నాయి. ప్రధాని రాకను పురస్కరించుకుని ఇంటి వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. ప్రధాని మోదీకి స్వాగతం పలకడం నుంచి ఆతిథ్యం వరకు అన్ని విషయాలను మంత్రి లోకేశ్ స్వయంగా దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ప్రధానికి అందించే విందులో తెలుగు సంప్రదాయం ప్రతిబింబించేలా ప్రత్యేక వంటకాలను సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల ఆతిథ్య సంప్రదాయాన్ని ప్రతిబింబించేలా మెనూ ఎంపిక చేసినట్లు పార్టీవర్గాలు చెబుతున్నాయి. ప్రధానికి అందించే విందులో ఏపీ, తెలంగాణ ప్రాంతీయ రుచులకు ప్రాధాన్యం ఇచ్చినట్లు సమాచారం. రాజకీయాలకు అతీతంగా ప్రధాని మోదీకి నారా లోకేశ్‌తో ప్రత్యేక అనుబంధం ఉందనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. గతంలో ఢిల్లీలో లోకేశ్‌ను స్వయంగా తన నివాసానికి ఆహ్వానించి ప్రధాని మోదీ సుమారు రెండున్నర గంటల పాటు సమావేశమైన విషయం అప్పట్లో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఏపీ అభివృద్ధి, కేంద్ర-రాష్ట్ర సంబంధాలు, పెట్టుబడులు, అభివృద్ధి ప్రాజెక్టులపై కూడా చర్చ జరిగే అవకాశముంది. ప్రధాని మోదీ రాకపై సీఎం చంద్రబాబు చేసిన ట్వీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు ఈ సమావేశాన్ని చరిత్రాత్మకంగా అభివర్ణిస్తున్నారు. ప్రధాని మోదీకి తెలుగు సంప్రదాయ ఆతిథ్యం ఇవ్వడానికి నారా కుటుంబం చేస్తున్న ఏర్పాట్లు రాజకీయ వర్గాల్లో ఆసక్తికరంగా మారాయి.

## మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత: వంగలపూడి అనిత




ప్రతి ఒక్కరూ కూడా మహిళలను గౌరవించాలి

వాసవి మహిళా మండలి నడుపుతున్న తీరు తనకు చాలా స్ఫూర్తిని ఇచ్చింది

కృష్ణా జిల్లా, : మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. తల్లుల త్యాగాలను మరవొద్దని పేర్కొన్నారు. అందరికీ మాతృదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం కృష్ణా జిల్లా పెనమలూరు మండలం గోశాల వృద్ధ మహిళల ఆశ్రమంలో మదర్స్ డే వేడుకల్లో అనిత, ఎమ్మెల్యే బోడేప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడారు. ఆ ఆశ్రమంలో ఎంతమందోకి ఆశ్రయం కల్పిస్తున్నారని చెప్పుకొచ్చారు. చాలామంది మాతృమూర్తులు వారి పిల్లలకు దూరంగా ఉన్నారని తెలిపారు. వాళ్లకు ఒక చిన్న ఆనందాన్ని ఇవ్వాలని,

## నాడు పీకలు కోసి.. నేడు నీతులు మాట్లాడటమా? వైసీపీ నేతలపై కొల్లు రవీంద్ర ఫైర్




★ వైసీపీ నేతలపై మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర విమర్శలు

★ నాడు అరాచకాలు చేసి నేడు నీతులు చెబుతున్నారని ఎద్దేవా

అమరావతి: వైసీపీ నేతలు నాడు ప్రజల పీకలు కోసి, అరాచకాలకు పాల్పడి.. నేడు నీతులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వారి ఉత్తర కుమార ప్రగల్భాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఆదివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను, ప్రస్తుత కూటమి ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు.

వైద్య రంగంలో వాస్తవాలు ఇవి

ఓ స్వయం ప్రకటిత మేధావి రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు తామే కట్టామని గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుట్టింది ఎన్టీఆర్ అని, ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు 22 మెడికల్ కాలేజీలు నిర్మించారని గుర్తు చేశారు. ప్రతిష్టాత్మక ఎయిమ్స్‌ను ఏపీకి తీసుకొచ్చింది చంద్రబాబే అయితే, దానికి ఐదేళ్ల పాటు కనీసం తాగునీరు కూడా ఇవ్వని నీచ చరిత్ర జగన్ రెడ్డిదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎయిమ్స్‌కు కృష్ణా జలాలను అందించిన ఘనత

## బెంగాల్‌లో తృణమూల్ 'మెల్ట్‌డౌన్'.. మమత, అభిషేక్‌లపై సొంత పార్టీ నేతల తిరుగుబాటు!




కోల్‌కతా,: పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన పరాజయం తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ)లో అగ్గి రాజేసింది. పదేళ్ల తిరుగులేని అధికారంలో ఉన్న పార్టీ, ఓటమి చవిచూడగానే అంతర్గత కుమ్ములాటలు బహిర్గతమయ్యాయి. ముఖ్యమంత్రి పీఠాన్ని కోల్పోయిన మమతా బెనర్జీతో పాటు, పార్టీ సెకండ్-ఇన్-కమాండ్ అభిషేక్ బెనర్జీ లక్ష్యంగా సీనియర్ నేతలు, ప్రతినిధులు విమర్శలు గుప్పిస్తున్నారు.

## విజయ్ ప్రభుత్వం ఎన్నాళ్లు ఉంటుందో చెప్పేసిన మంత్రి కీర్తన




చెన్నై: తమిళనాడు అతి పిన్న వయస్కురాలైన ఎమ్మెల్యేగా నిలిచిన టీవీకే నాయకురాలు ఎస్.కీర్తన (29) ఆదివారం కొత్త ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ క్యాబినెట్‌లో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన తొమ్మిది మంది మంత్రుల్లో ఆమె ఒకరిగా నిలిచారు. ?కీర్తన తెలుగు యువతి. 1996లో విరుదునగర్‌లో జన్మించారు. విజయ్ క్యాబినెట్‌లో ఏకైక మహిళా మంత్రి ఆమె. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కీర్తన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ..




## "రాజకీయాలు మాట్లాడబోనని రేవంత్ అన్నారు.. నేను కూడా..

హైదరాబాద్: "రాజకీయాలు మాట్లాడబోనని రేవంత్‌రెడ్డి అన్నారు. నేను కూడా రాజకీయాలు మాట్లాడబోను" అంటూ ప్రధాని నరేంద్ర మోదీ చమత్కరించారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా హెచ్ఐసీసీలో నిర్వహించిన సభలో మోదీ పాల్గొన్నారు. పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు నేతలు పాల్గొన్నారు. మోదీ ప్రసంగానికి ముందు రేవంత్ రెడ్డి కూడా మాట్లాడారు. ఆ సమయంలో రేవంత్ చేసిన వ్యాఖ్యను గుర్తు చేస్తూ మోదీ పై విధంగా వ్యాఖ్యానించడంతో అక్కడున్న వారంతా చిరునవ్వులు

## మోదీ పెద్ద మనసు కలవారని వాళ్లు చెబుతుంటారు... ఆ పెద్ద మనసుతో సహకరించండి: మోదీకి రేవంత్ విజ్ఞప్తి

➤ తెలంగాణ అభివృద్ధికి ప్రధాని మోదీ సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి వినతి

➤ గుజరాత్ మోడల్ నిర్మాణంలో మన్మోహన్ సింగ్ సహకరించినట్లే తనకు మద్దతివ్వాలని విజ్ఞప్తి

➤ 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతామని హామీ

➤ రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, మూసీ ప్రాజెక్టులపై ప్రత్యేకంగా సమీక్షించాలని మనవి




హైదరాబాద్: తెలంగాణ అభివృద్ధికి, రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా హెచ్ఐసీసీలో జరిగిన సభలో సీఎం రేవంత్ రెడ్డి హిందీలో ప్రసంగించి అందరి దృష్టిని ఆకర్షించారు. దేశాభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తామని స్పష్టం చేస్తూనే, తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలను ప్రధాని ముందుంచారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎప్పుడూ మోదీ చాలా పెద్ద మనసున్న వారని చెబుతుంటారు, ఆ పెద్ద మనసుతో తెలంగాణ పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని మోదీని రేవంత్ కోరారు. దేశ ప్రగతికి సంబంధించిన విషయాల్లో రాజకీయాలు చేయబోమని, వికసిత్ భారత్ నిర్మాణంలో తెలంగాణను భాగస్వామిని చేస్తామని ఆయన ప్రధానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం కేవలం కేంద్ర ప్రభుత్వానిది కాదని, ఇది తెలంగాణ అభివృద్ధి ఉత్సవమని రేవంత్ రెడ్డి అన్నారు. "ప్రధాని మోదీ వికసిత్ భారత్ 2047 లక్ష్యాన్ని ప్రకటించిన రోజే, దానికి అనుగుణంగా మేం 'తెలంగాణ రైజింగ్ 2047' పాలసీ డాక్యుమెంట్‌ను విడుదల చేశాం. దేశాన్ని 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న మీ కలను సాకారం చేయడంలో తెలంగాణ 10% వాటాను అందిస్తుంది.

# ప్రధాని మోదీకి టీపీసీసీ చీఫ్ బహిరంగ లేఖ




హైదరాబాద్, : ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ బహిరంగ లేఖ రాశారు. రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని బహిరంగ లేఖలో 10 అంశాలను ప్రస్తావించారు. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణకు ఆమోదం, మూసీ పునరుజ్జీవనానికి అనుమతులు, రీజినల్ రింగ్ రోడ్ దక్షిణ భాగం నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని లేఖలో పేర్కొన్నారు. లేఖకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే...

1. హైదరాబాద్ మెట్రో రైలు విస్తరణ

హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తోంది. ట్రాఫిక్ ఒత్తిడి, ప్రజా రవాణా అవసరాలు పెరుగుతున్నాయి. అందుకే తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో విస్తరణను అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టుగా ఎంచుకుంది. ఇప్పటికే మెట్రో ఫేజ్--1ను రాష్ట్ర ప్రభుత్వం ఎల్? అండ్? నుంచి 100 శాతం వాటా కొనుగోలు చేసింది. విస్తరణకు అడ్డంకులు తొలగిపోవటంతో ఫేజ్--2 విస్తరణకు కేంద్రం తక్షణం ఆమోదం ఇవ్వాలని రాష్ట్రం కోరుతోంది. మొత్తం 122.9 కి.మీ. విస్తరణకు సుమారు రూ.38,595 కోట్ల ప్రాజెక్టుకు జాయింట్ వెంచర్‌లో చేపట్టేందుకు కేంద్రం వెంటనే ఆమోదం తెలపాలి.

### "ఖజానా ఖాళీ" అని అప్పుడే సాకులు చెప్పొద్దు...

# విజయ్‌కు స్టాలిన్ చురకలు!

ఢిల్లీ: తమిళనాడు నూతన ముఖ్యమంత్రిగా, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో డీఎంకే అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూనే, తీవ్రమైన రాజకీయ విమర్శలతో కూడిన హెచ్చరికలు జారీ చేశారు. "తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్‌కు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే మీరు సంతకం చేసిన ఉత్తర్వులను కూడా నేను స్వాగతిస్తున్నాను. అయితే, వస్తూనే ప్రభుత్వం దగ్గర డబ్బు లేదని మాట్లాడటం మొదలుపెట్టవద్దు. అవన్నీ ఉన్నాయి. ప్రజలకు ఇవ్వాలన్న మనసు, పరిపాలనా దక్షత మాత్రమే కావాలి. గత ఐదేళ్లలో మేము కోవిడ్, వరదలు వంటి ఎన్నో సమస్యలను, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వివక్షను ఎదుర్కొని లెక్కలేనన్ని ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేశాం. 'గత ప్రభుత్వం రూ. 10 లక్షల కోట్ల అప్పు చేసి, ఖజానాను ఖాళీ చేసి వెళ్లిపోయింది' అని మీ మొదటి ప్రసంగంలోనే ఆరోపించారు కదా. తమిళనాడు అప్పులు అనుమతించిన పరిధిలోనే ఉన్నాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గురించి గత ఫిబ్రవరి బడ్జెట్‌లోనే మేము స్పష్టంగా చెప్పాం. ఆ విషయం మీకు తెలియదా? ఆ తర్వాతే కదా మీరు ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చింది? మీకు ఓటు వేసిన ప్రజలను మళ్లీ తప్పుదోవ పట్టించి మోసం చేయకండి. 'ఆచరణ సాధ్యమైన వాటినే హామీలుగా ఇస్తాను' అని చెప్పి అధికారంలోకి వచ్చిన మీరు ఇప్పుడిప్పుడే ప్రభుత్వ పాలనలోకి అడుగుపెడుతున్నారు. త్వరలోనే, మాలాగా మీరు కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను ఎలా నెరవేర్చాలనే మెలకువలను నేర్చుకుంటారని నేను నమ్ముతున్నాను. ఓటు వేసిన ప్రజలతో పాటు, నేను కూడా అదే ఆశిస్తున్నాను. మీ పాలనలో తమిళనాడు అభివృద్ధి ప్రయాణం కొనసాగాలని మరోసారి ఆకాంక్షిస్తూ, నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అంటూ స్టాలిన్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

## బెంగాల్‌లో తృణమూల్ 'మెల్ట్‌డౌన్'..

## మమత, అభిషేక్‌లపై సొంత పార్టీ నేతల తిరుగుబాటు!

మొదటి పేజి తరువాయి

పార్టీ సెకండ్-ఇన్-కమాండ్ అభిషేక్ బెనర్జీ లక్ష్యంగా సీనియర్ నేతలు, ప్రతినిధులు విమర్శలు గుప్పిస్తున్నారు. పార్టీ ప్రతినిధిగా టీవీ చర్చల్లో చురుగ్గా పాల్గొనే రిజు దత్తా, ప్రస్తుత ముఖ్యమంత్రి సువేందు అధికారితో పాటు బీజేపీ నేతలకు క్షమాపణలు చెబుతూ వీడియో విడుదల చేయడం తాజా సంచలనం. గతంలో తాను చేసిన అనుచిత వ్యాఖ్యలన్నీ పార్టీ ఒత్తిడి వల్లే చేశానని ఆయన పేర్కొన్నారు. దీనిపై స్పందించిన టీఎంసీ.. రిజు దత్తాతో పాటు కోహినూర్ మజుందార్, కార్తీక్ ఘోష్‌లను ఆరేళ్ల పాటు పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. మాజీ క్రికెటర్, మాజీ మంత్రి మనోజ్ తివారీ చేసిన వ్యాఖ్యలు పార్టీని ఆత్మరక్షణలో పడేశాయి. 2026 ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఒక్కో అభ్యర్థి నుంచి రూ. 5 కోట్లు డిమాండ్ చేశారని ఆయన ఆరోపించారు. తాను ఆ డబ్బు ఇవ్వడానికి నిరాకరించానని స్పష్టం చేశారు. అంతేకాకుండా, సీనియర్ మంత్రి అరూప్ బిశ్వాస్‌పై విమర్శలు చేస్తూ.. ఆయనకు క్రీడల పట్ల కనీస అవగాహన లేదని, గత ఏడాది మెస్సీ పర్యటనలో ఆయన ప్రవర్తన వల్ల అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర పరువు పోయిందని మండిపడ్డారు. పార్టీ ఓటమికి అభిషేక్ బెనర్జీ పనితీరు, సీనియర్ నేతలకు అందుబాటులో లేకపోవడమే కారణమని పలువురు నేతలు బాహాటంగానే చెబుతున్నారు. కృష్ణేందు నారాయణ్ చౌదరి (మాల్డా నేత) కూడా ఇదే తీరుని కనబరుస్తున్నారు. సీనియర్ నేతలను గౌరవించకపోవడం, ఎవరికీ అందుబాటులో ఉండకపోవడం వల్లే మాల్డా వంటి చోట్ల పార్టీ దెబ్బతిందని అభిషేక్‌పై విరుచుకుపడ్డారు. అభిషేక్ బెనర్జీని కలవాలంటే నేతలు గంటల తరబడి వేచి చూడాల్సి వచ్చేదని కోహినూర్ మజుందార్ వ్యాఖ్యానించారు. పార్టీలో ఇంత జరుగుతున్నా డెరెక్ ఒబ్రెయిన్, చంద్రిమా భట్టాచార్య వంటి కీలక నేతలు స్పందించడానికి నిరాకరిస్తున్నారు. మరోవైపు కూచ్ బెహార్ నేత రవీంద్రనాథ్ ఘోష్ కుమార్తె పాపియా ఘోష్ కూడా నాయకత్వంపై అసంతృప్తి వ్యక్తం చేయడంతో ఆమెపై క్రమశిక్షణ చర్యలు తీసుకునే యోచనలో పార్టీ ఉంది. అధికారం కోల్పోవడంతో పాటు, ద్వితీయ శ్రేణి నాయకత్వానికి (అభిషేక్ బెనర్జీ) సీనియర్లకు మధ్య ఉన్న అగాధం ఇప్పుడు టీఎంసీ ఉనికినే ప్రశ్నార్థకం చేస్తోంది. అటు బీజేపీ నేతలు ఈ అసమ్మతి నేతలకు మద్దతు ఇస్తుండటం బెంగాల్ రాజకీయాల్లో మరో భారీ మార్పుకు సంకేతంగా కనిపిస్తోంది.

## విజయ్ ప్రభుత్వం ఎన్నాళ్లు ఉంటుందో చెప్పేసిన మంత్రి కీర్తన

మొదటి పేజి తరువాయి

మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కీర్తన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. కొత్తగా ఎన్నికైన ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ ప్రభుత్వం 35-50 ఏళ్లు కొనసాగుతుందని అన్నారు. విజయ్ టీవీకే ప్రభుత్వం మార్పు తీసుకొచ్చిందని చెప్పారు. దళపతి ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ వచ్చేశారని, ఇక అన్నీ మారిపోతాయని ఆమె ఉత్సాహంగా చెప్పారు. ప్రతిభకు విజయ్ ఇచ్చే ప్రాధాన్యాన్ని ఆమె ప్రస్తావించారు. తనకు మంత్రి పదవి రావడం టీవీకే పార్టీ విధానాన్ని చూపుతోందని చెప్పారు. "మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం పొందడం, క్యాబినెట్ మంత్రి కావడం ఏ రాష్ట్రంలోనైనా సులభమా? కాదు. విజయ్ ప్రతిభను చూస్తారు, నైపుణ్యాన్ని చూస్తారు. మార్పులన్నీ తీసుకురావడానికే మేము వచ్చాం. ఈ ప్రభుత్వం 35-50 ఏళ్లు కొనసాగుతుంది. మాది అత్యంత దీర్ఘకాలం కొనసాగిన ప్రభుత్వం అవుతుంది" అని ఆమె అన్నారు. కీర్తన మదురై కామరాజ్ విశ్వవిద్యాలయానికి అనుబంధ కళాశాలలో గణితంలో బీఎస్సీ పూర్తి చేశారు. తర్వాత 2019లో పుదుచ్చేరి విశ్వవిద్యాలయంలో స్టాటిస్టిక్స్‌లో ఎమ్మెస్సీ చేశారు. ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో కీర్తన శివకాశి స్థానం నుంచి 11,697 ఓట్ల మెజార్టీతో గెలిచారు. గతంలో కీర్తన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... "నేను హిందీలో మాట్లాడుతున్నాను. మా పార్టీ ప్రాతినిధిత్వాన్ని భారత్ అంతటా, ఇతర దేశాల్లో కూడా విస్తరించాలనుకుంటున్నాను. అందుకే హిందీలో మాట్లాడుతున్నాను. నా నాయకుడి గురించి అందరికీ తెలియాలి. మా పార్టీ గురించి అందరికీ తెలియాలి. రాజకీయాలకు భయపడకూడదు. అందరూ రాజకీయాల్లోకి రావాలి. నేను ఒక ఉదాహరణ మాత్రమే. అందరూ రాజకీయాల్లో చేరాలి అనేదే నా కోరిక" అని చెప్పారు. ఇదిలా ఉండగా, కీర్తనతో పాటు ఎన్ ఆనంద్, ఆధవ్ అర్జున, కేఏ సెంగొట్టైయన్, కేజీ అరుణ్‌రాజ్, పి.వెంకటరామనన్, ఆర్.నిర్మల్‌కుమార్, రాజ్‌మోహన్, టీకే ప్రభు కూడా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. తమిళనాడు గవర్నర్ ఆర్లేకర్ శనివారం విజయ్‌తో రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించారు.. మే 13లోపు అసెంబ్లీలో మెజార్టీ నిరూపించాలని ఆదేశించారు.


## మోదీ పెద్ద మనసు కలవారని వాళ్లు చెబుతుంటారు...

## ఆ పెద్ద మనసుతో సహకరించండి: మోదీకి రేవంత్ విజ్ఞప్తి

మొదటి పేజి తరువాయి

దేశాన్ని 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్న మీ కలను సాకారం చేయడంలో తెలంగాణ 10% వాటాను అందిస్తుంది. దేశ జనాభాలో 3% కంటే తక్కువ ఉన్నప్పటికీ, దేశ జీడీపీలో 5% వాటాను తెలంగాణ అందిస్తోంది. రానున్న రోజుల్లో దీన్ని 10 శాతానికి పెంచడమే మా లక్ష్యం" అని వివరించారు. ఈ లక్ష్య సాధన కోసం ఒక ఆసక్తికరమైన పోలికను ప్రధాని ముందుంచారు. "గతంలో మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు, మీరు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆనాడు మీ 'గుజరాత్ మోడల్'కు ఆయన సహకరించారు. ఇప్పుడు మీరు ప్రధానిగా ఉండగా, నేను ముఖ్యమంత్రిగా ఉన్నాను. రాష్ట్ర ప్రజలు నాపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. రానున్న పదేళ్లలో 'తెలంగాణ మోడల్' నిర్మించి, 2034 నాటికి రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికి మీ ఆశీస్సులు, సహకారం ఎంతో అవసరం" అని రేవంత్ విజ్ఞప్తి చేశారు. దేశానికి ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్ నగరాలు గ్రోత్ ఇంజన్ల వంటివని, ఈ నగరాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ నగరాల నుంచి వచ్చే అభివృద్ధి ప్రతిపాదనలకు సత్వరమే అనుమతులు ఇచ్చేందుకు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ)లో ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ లేదా సింగిల్ విండో వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణకు అత్యంత కీలకమైన రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో రైలు విస్తరణ, మూసీ నది సుందరీకరణ, ఫ్యూచర్ సిటీ రేడియల్ రోడ్లు, హైదరాబాద్-మచిలీపట్నం పోర్టు మధ్య 12 లైన్ల ఎక్స్‌ప్రెస్ హైవే, రైల్వే లైన్ వంటి పెండింగ్ ప్రాజెక్టులను సీఎం రేవంత్ ప్రస్తావించారు. "ఈ ప్రాజెక్టులపై చర్చించేందుకు తెలంగాణ కోసం ఒక రెండు గంటల సమయం కేటాయించి ప్రత్యేక సమీక్ష నిర్వహించండి. మా ప్రతిపాదనలన్నింటినీ మీ ముందు ఉంచుతాం" అని కోరారు.

## "రాజకీయాలు మాట్లాడబోనని రేవంత్ అన్నారు.. నేను కూడా.."



హైదరాబాద్: "రాజకీయాలు మాట్లాడబోనని రేవంత్‌రెడ్డి అన్నారు. నేను కూడా రాజకీయాలు మాట్లాడబోను" అంటూ ప్రధాని నరేంద్ర మోదీ చమత్కరించారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా హెచ్ఐసీసీలో నిర్వహించిన సభలో మోదీ పాల్గొన్నారు. పలు అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సహా పలువురు నేతలు పాల్గొన్నారు. మోదీ ప్రసంగానికి ముందు రేవంత్ రెడ్డి కూడా మాట్లాడారు. ఆ సమయంలో రేవంత్ చేసిన వ్యాఖ్యను గుర్తు చేస్తూ మోదీ పై విధంగా వ్యాఖ్యానించడంతో అక్కడున్న వారంతా చిరునవ్వులు చిందించారు. కాగా, మోదీ ప్రసంగిస్తూ.. "గుజరాత్‌కు మీరు అప్పట్లో ఎన్ని నిధులు ఇచ్చారో తెలంగాణకు కూడా అంతే నిధులు ఇస్తాం. సైబరాబాద్ అభివృద్ధికి వేల కోట్లు రూపాయలు కేటాయించాం. తెలంగాణలో జాతీయ రహదారులు రెట??టింపు అయ్యాయి. ఇప్పుడు బడ్జెట్‌లో తెలంగాణకే రూ.5,500 కోట్లు రైల్వే పనులకు కేటాయించాం. దేశంలో టెక్స్‌టైల్ రంగానికి ఊతమిచ్చేలా నిర్ణయాలు తీసుకున్నాం. వరంగల్ పీఎం మిత్ర పార్కు ద్వారా దేశంలో టెక్స్‌టైల్స్ రంగానికి ఊతమిస్తుంది. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలతో ఉద్యోగ కల్పన జరుగుతుంది. ఉద్యోగ అవకాశాలకు హైదరాబాద్ కేంద్రంగా మారింది. ఇప్పుడు తెలంగాణ రైల్వే బడ్జెట్ ఎన్నో రెట్లు పెరిగింది. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోంది. 2014లో ఉమ్మడి ఏపీలో రైల్వే బడ్జెట్ రూ.1000 కోట్లు మాత్రమే. హైదరాబాద్ అభివృద్ధికి వేలాది కోట్లు కేటాయించాం. రోడ్లు, రైల్ కనెక్టివిటీని పెంచాం. తెలంగాణ అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది." అని చెప్పారు.

# ప్రధాని మోదీకి టీపీసీసీ చీఫ్ బహిరంగ లేఖ

2. మూసీ నది పునరుజ్జీవనం

మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుకు కేంద్రం తగిన సహకారం అందించాలి. మూసీని కేవలం శుద్ధి ప్రాజెక్టుగా కాకుండా, నగర పర్యావరణం, ప్రజా ఆరోగ్యం, పర్యాటకం, పట్టణ సుందరీకరణకు సంబంధించి సమగ్ర ప్రాజెక్టుగా ఎంచుకుంది. కేంద్రం ప్రత్యేక ఆర్థిక సాయం అందించాలి. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు జాతీయ స్థాయి అర్బన్? రివర్ పునరుద్ధరణ ప్రాజెక్టుగా పరిగణించి కేంద్రం త్వరగా నిధులు, అనుమతులివ్వాలి.

3. రీజినల్ రింగ్ రోడ్

తెలంగాణ అభివృద్ధికి కీలకమైన రీజినల్ రింగ్ ?రోడ్డు ఉత్తర భాగానికి కేబినేట్? ఆమోదంతో పాటు నిధులు మంజూరు చేయాలి.? దక్షిణ భాగం నిర్మాణానికి అనుమతులు అనుమతులు వెంటనే అప్రూవ్ చేయాలి. రీజనల్? రింగ్ రోడ్డు పూర్తైతే హైదరాబాద్‌పై రవాణా ఒత్తిడి తగ్గి, చుట్టుపక్కల జిల్లాల్లో పెట్టుబడులు, ఉపాధి, రవాణా సౌకర్యాలు పెరుగుతాయి.

4. రీజనల్? రింగ్? రైలు

రీజనల్? రింగ్ రోడ్డు వెంట ప్రతిపాదనల్లో ఉన్న రీజనల్ రింగ్ రైలు ప్రాజెక్టును వీలైనంత తొందరగా చేపట్టాలి. వంద శాతం కేంద్రం నిధులతోనే ఈ ప్రాజెక్టు చేపట్టాలి.

5. గ్రీన్? ఫీల్డ్ ఎక్స్?ప్రెస్? హైవే

హైదరాబాద్? నుంచి అమరావతి మీదుగా బందర్? పోర్ట్ వరకు 12 లేన్? గ్రీన్? ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్? హైవే, హైదరాబాద్? నుంచి బెంగుళూరు హై స్పీడ్? కారిడార్?ను అభివృద్ధి చేసేందుకు గ్రీన్? ఫీల్డ్ ఎక్స్? ప్రెస్? హైవే నిర్మాణం చేపట్టేందుకు కేంద్రం చొరవ చూపాలి.



6. రేడియల్ రోడ్లు

ఔటర్? రింగ్? రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకు రేడియల్? రోడ్లను నిర్మించాల్సి ఉంది. రేడియల్ రోడ్ల నిర్మాణానికి సుమారు రూ.45 వేల కోట్ల ఆర్థిక సహాయం అందించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. వీటిని రాష్ట్ర రోడ్లుగా కాకుండా, జాతీయ అభివృద్ధి కారిడార్లుగా పరిగణించాలి.

7. హైదరాబాద్ సిగ్నల్ ఫ్రీ ప్రాజెక్ట్

హైదరాబాద్‌ను సిగ్నల్ ఫ్రీ, ట్రాఫిక్ రిలీఫ్ నగరంగా మార్చే ప్రాజెక్టు కేంద్రం ఆర్థిక సాయం అందించాలి. ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్లు, జంక్షన్ అభివృద్ధి, ప్రధాన జాతీయ రహదారుల విస్తరణకు నిధులివ్వాలి. ఈ ప్రాజెక్టులు పూర్తైతే ప్రయాణ సమయం తగ్గి, ఇంధన వినియోగం, కాలుష్యం, ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతాయి.

8. సెమీ కండక్టర్ ప్రాజెక్టులు

తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ ఫ్యాబ్ సిటీ, ఫ్యూచర్ సిటీ పరిసరాలను సెమీకండక్టర్--ఎలక్ట్రానిక్స్ హబ్‌గా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. ఇండియా సెమీకండక్టర్ మిషన్ కింద తెలంగాణకు తక్షణ ప్రాధాన్యం ఇవ్వాలి. ఇప్పటికే కేంద్ర పరిశీలనలో ఉన్న ప్రాజెక్టులకు తుది ఆమోదం ఇవ్వాలి.

9. తుమ్మిడిహెట్టి -- మహారాష్ట్ర నో అబ్జెక్షన్

తెలంగాణలోని మెట్ట ప్రాంతాలకు తక్కువ ఖర్చుతో సాగు నీటిని, తాగునీటిని అందించే తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం సహకరించాలి. అంతరాష్ట్ర సమన్వయం అవసరమైనందుకు మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు ముందుకు సాగేలా కేంద్రం మధ్యవర్తిత్వం చేయాలి. 150 మీటర్ల ఎత్తున తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి నో అబ్జెక్షన్? ఇప్పించాలి.

10. విభజన హామీలు -- పెండింగ్ అంశాలు

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఇచ్చిన హామీల్లో అనేక అంశాలు ఇంకా పూర్తిగా అమలు కాలేదు. రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా వీటిని కేంద్రం అమలు చేయాలి. కాజీపేటలో ప్రస్తుతం రూ.521 కోట్ల వ్యయంతో తయారీ యూనిట్ పనులు పూర్తికి సమీపంలో ఉన్నప్పటికీ, దాన్ని పూర్తి స్థాయి కోచ్ ఫ్యాక్టరీగా అభివృద్ధి చేయాలి. పెండింగ్ రైల్వే లైన్లకు ఆమోదం తెలపాలి. కొత్త జిల్లాలకు జవహర్ నవోదయ, కేంద్రీయ విద్యాలయాలు త్వరగా మంజూరు చేయాలి. పై అంశాలను ప్రధాని మోదీకి రాసిన లేఖలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. బీజేపీ మంత్రులు, ఎంపీలు ఈ అంశాలపైన మోదీ పైన ఒత్తిడి తీసుకువచ్చి వెంటనే అనుమతులు వచ్చేలా చూడాలని ఆయన సూచించారు. ఈ అంశాలపైన స్పష్టత ఇస్తేనే తెలంగాణపైన ప్రధాని మోదీకి, బీజేపీకి ప్రేమ ఉన్నట్లుగా భావిస్తామని, లేకుంటే మిమ్మల్ని రాష్ట్ర ప్రజలు ద్రోహులుగా చూస్తారని మహేశ్ గౌడ్ అన్నారు.

## తమిళనాడులో మిత్రుడికి

## కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచింది: ప్రధాని మోదీ

ఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ తమిళనాడులో దశాబ్దాల పాటు తనకు మిత్రపక్షంగా ఉన్న డీఎంకేకు వెన్నుపోటు పొడిచిందని ప్రధాని నరేంద్రమోదీ ఆరోపించారు. అధికారం కోసం ఎంతోకాలంగా కలిసి ఉన్న మిత్రుడిని వదిలేసిందని అన్నారు. బెంగళూరులోని హెచ్ఏఎల్ విమానాశ్రయం సమీపంలో జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతోందని విమర్శించారు. డీఎంకేతో పొత్తు పెట్టుకోవడం వల్లే కాంగ్రెస్ ఎన్నోసార్లు సంక్షోభాల నుంచి బయటపడిందని పేర్కొన్నారు. 2014కు ముందు పదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వం డీఎంకే వల్లే మనుగడ సాగించిందని అన్నారు. అలాంటి పార్టీని కష్ట సమయంలో వదిలేసిందని ఆరోపించారు. అధికారంపై ఉన్న దురాశతో స్టాలిన్‌ను వదిలి, టీవీకేతో చేతులు కలిపిందని దుయ్యబట్టారు. అధికారం కోసం దొరికిన తొలి అవకాశంలోనే మిత్రుడిని మోసం చేసిందని విమర్శించారు. రాజకీయంగా తన ఉనికిని నిలుపుకోవడానికి కాంగ్రెస్ ఎంతటి నీచరాజకీయానికైనా దిగజారుతుందని వ్యాఖ్యానించారు. అందుకే 40 ఏళ్ల క్రితం 400కు పైగా సీట్లున్న కాంగ్రెస్ ఇప్పుడు 100 సీట్లను కూడా సాధించలేకపోతోందని అన్నారు. ఓటమిని కూడా ఒప్పుకోలేనంత అహంకారం కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలకు ఉందని విమర్శించారు. ప్రతి దానికి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ సంస్థలను నిందించడం అలవాటుగా మారిందని విమర్శించారు. కర్ణాటకలో అంతర్గత విబేధాల కారణంగా సుపరిపాలన అందించడంలో కాంగ్రెస్ విఫలమవుతోందని అన్నారు. గత మూడేళ్లలో ఇక్కడి ప్రభుత్వానికి అంతర్గత కలహాలను పరిష్కరించుకోవడంతోనే సరిపోయిందని అన్నారు. ప్రస్తుత సీఎం ఎంతకాలం కొనసాగుతారు లేదా మరో నాయకుడికి అవకాశం వస్తుందా కూడా చెప్పలేని పరిస్థితుల్లో ఉందని అన్నారు. సరైన అజెండా లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత వస్తోందని దుయ్యబట్టారు. దేశ ప్రజల్లో ఆ పార్టీకి ఆదరణ తగ్గిపోతోందని అన్నారు. సురక్షిత పాలన, అభివృద్ధి కోసం దేశ ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. అందుకే ఇటీవల జరిగిన పశ్చిమ బెంగాల్, అసోం ఎన్నికల్లో ప్రజలు బీజేపీకి పట్టం కట్టారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ప్రవేశాలు

## ఈ ఏడాది యథావిధిగా చేపట్టాలి

మొదటి పేజి తరువాయి

సీబీఎస్ఈతో పాటు మెజారిటీ రాష్ట్రాలు 11, 12 తరగతుల విధానాన్ని అనుసరిస్తున్నాయి. మన రాష్ట్రంలో మాత్రం ఇంటర్మీడియట్ విద్య వేరుగా ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి వరకు చదివిన విద్యార్థుల్లో అత్యధికులు ఆ తర్వాత ఇంటర్మీడియట్‌కు వేరుగా ఉన్న కళాశాలల్లో చేరకుండా విద్యను నిలిపివేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్ ను వేరుగా కాకుండా 11, 12 తరగతులుగా కొనసాగించాలని ముఖ్యమంత్రి గారు గతంలో అధికారులకు సూచించారు. ఇదే అంశాన్ని తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సైతం తన నివేదికలో పేర్కొంది. ఇటీవల ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలు నిలిపివేస్తూ అధికారులు ప్రకటన విడుదల చేయడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుంచి ఆందోళన వ్యక్తమైంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి గారు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు గారితో పాటు ఇతర ఉన్నతాధికారులతో సమీక్షించారు. విలీనంతో ముడిపడిన పలు సాంకేతిక సమస్యలను క్షుణ్ణంగా అధ్యయనం చేయాల్సి ఉన్నందున ఈ ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేయాలని నిర్ణయించారు. విలీన ప్రక్రియకు సంబంధించి భాగస్వాములతో విస్తృతంగా సంప్రదింపులు నిర్వహించాలని ముఖ్యమంత్రి గారు అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీపై నియమించిన కమిటీ అధ్యయనం చేసి తన నివేదిక సమర్పించాలని సూచించారు. నివేదికపై శాసనసభలో చర్చించి తుది నిర్ణయం తీసుకుందామని ముఖ్యమంత్రి గారు స్పష్టం చేశారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధిలో

## ఏపీకి జాతీయ గుర్తింపు.. పవన్ కల్యాణ్ ప్రశంసలు

అమరావతి,: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జాతీయ స్థాయిలో మరో కీలక గుర్తింపు లభించింది. కేంద్రప్రభుత్వం ప్రకటించిన దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్--2025, నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ పురస్కార్--2025 అవార్డుల్లో దేశవ్యాప్తంగా ఏపీ రెండో స్థానం సాధించింది. ఈ విజయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం స్పందించారు.. స్థానిక సంస్థలను బలోపేతం చేయాలనే దృఢ సంకల్పంతో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కేంద్రప్రభుత్వం గుర్తించడం గర్వకారణమని తెలిపారు. గ్రామ పంచాయతీలు సాధించిన విజయాన్ని ప్రత్యేకంగా పవన్ కల్యాణ్ ప్రస్తావించారు. గ్రామస్థాయిలో పనిచేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామప్రజల సమష్టి కృషి వల్లే ఈ గుర్తింపు వచ్చిందని అన్నారు. వివిధ విభాగాల్లో జాతీయ స్థాయి అవార్డులు సాధించిన గ్రామ పంచాయతీల్లో శృంగవరం, బొక్కసంపాలెం, చెముళ్లపల్లి, గుండమాల పేర్లు నిలిచాయి. ఈ గ్రామాల సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలకు పవన్ కల్యాణ్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు సమర్థవంతంగా అమలు చేయడం, ప్రజల భాగస్వామ్యంతో పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకి కూడా పవన్ కల్యాణ్ మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, గ్రామీణ ప్రగతి కోసం సీఎం అందిస్తున్న సహకారం కీలకమని అన్నారు. స్థానిక సంస్థలను బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయని పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు.

### మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత: వంగలపూడి అనిత

మొదటి పేజి తరువాయి

చాలామంది మాతృమూర్తులు వారి పిల్లలకు దూరంగా ఉన్నారని తెలిపారు. వాళ్లకు ఒక చిన్న ఆనందాన్ని ఇవ్వాలని, వాళ్లందరి దీవెనలు పంచుకోవాలని ఈ ఆశ్రమానికి తాను వచ్చానని అన్నారు. వీళ్లందరి కళ్లలో కనిపిస్తున్న ఆనందం, వాసవి మహిళా మండలి నడుపుతున్న తీరు తనకు చాలా స్ఫూర్తిని ఇచ్చిందని హోంమంత్రి అనిత తెలిపారు. ఈ ఆశ్రమం తమదే అనే భావన వారిలో ఉందని చెప్పుకొచ్చారు. సమాజంలో తల్లికి ఇచ్చే గౌరవస్థానం ప్రపంచంలో ఎవరికీ లేదని వ్యాఖ్యానించారు. దేవుడు కూడా ప్రథమ స్థానాన్ని తల్లికే ఇచ్చారని ప్రస్తావించారు. అలాంటి తల్లులు ఎప్పుడూ ఇబ్బంది పడకూడదని సూచించారు. పిల్లలను కనిపెంచడానికి వాళ్లు ఎన్ని త్యాగాలు చేస్తారో అందరికీ తెలుసునని తెలిపారు. ఒక బిడ్డను కనడానికి తల్లి ఎంతగానో ప్రసవ వేదన పడుతోందని అన్నారు. అలాంటి తల్లులందరికీ ఒక ఆసరాగా నిలబడాల్సిన అవసరం మనందరిపై ఉందని చెప్పుకొచ్చారు. అందుకే ఈరోజు తన పిల్లలిద్దరినీ కూడా తీసుకువచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొనేలా చేశానని తెలిపారు. మహిళల విషయంలో మంత్రి నారా లోకేశ్ చూపుతున్న స్ఫూర్తిని కూడా మనం ఆదర్శంగా తీసుకోవాలని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

తల్లిని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది: ఎమ్మెల్యే బోడే ప్రసాద్

సమాజంలో తల్లిని గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు. ఈ ఆశ్రమంలోని తల్లులందరిని ఒకసారి కలిసి వారి ప్రేమను పంచుకోవాలనే ఇక్కడికి వచ్చామని.. వారి కష్టసుఖాలు కూడా విన్నానని చెప్పుకొచ్చారు. ఈరోజు వృద్ధుల ఆశ్రమాలు ఎక్కువగా పెరుగుతున్నాయని.. ఆ అవసరం లేకుండా ప్రతి బిడ్డ కూడా తల్లిని చూసుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రతి ఒక్కరూ కూడా మహిళలను గౌరవించాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అన్నారు.

### నాడు పీకలు కోసి.. నేడు నీతులు మాట్లాడటమా?

## వైసీపీ నేతలపై కొల్లు రవీంద్ర ఫైర్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎయిమ్స్‌కు కృష్ణా జలాలను అందించిన ఘనత తమదేనని స్పష్టం చేశారు. "ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్చడం తప్ప జగన్ చేసిందేమిటి? రూ.8,480 కోట్ల అంచనాతో 17 కాలేజీల నిర్మాణానికి కేంద్రం నిధులు మినహా రాష్ట్రం నుంచి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు" అని ఆరోపించారు. ప్రభుత్వ భాగస్వామ్యంతో పనులు ఆలస్యమవుతాయనే ఉద్దేశంతోనే ప్రపంచవ్యాప్తంగా ఆమోదం పొందిన పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానాన్ని ఎంచుకున్నామన్నారు. ఈ విధానం ద్వారా రెండేళ్లలో 2500 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి తేవడమే లక్ష్యమన్నారు. పీపీపీ ఆసుపత్రుల్లో 70 శాతం పడకలు ఎన్టీఆర్ వైద్య సేవ, ఆయుష్మాన్ భారత్ లబ్ధిదారులకు కేటాయించి పేదలకు ఉచిత వైద్యం అందిస్తామని తెలిపారు.

విద్యా వ్యవస్థను ధ్వంసం చేశారు

జగన్ రెడ్డి హయాంలో విద్యా రంగం పూర్తిగా నాశనమైందని కొల్లు రవీంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. 2014-19 మధ్య విద్యా ప్రమాణాల్లో మూడో స్థానంలో ఉన్న ఏపీ, 2019-24 నాటికి 19వ స్థానానికి పడిపోయిందని విమర్శించారు. "ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ నిర్వహించలేదు. వేలాది స్కూళ్లను మూసివేసి గ్రామీణ విద్యార్థులను చదువుకు దూరం చేశారు. పదో తరగతి ఉత్తీర్ణత 62 శాతానికి పడిపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చాక దాన్ని 85 శాతానికి పెంచిన ఘనత నారా లోకేశ్‌ది. అధికారంలోకి రాగానే 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశాం" అని తెలిపారు. జగన్ పాలనలో విద్యార్థులు కనీసం అంకెలు, అక్షరాలు కూడా గుర్తించలేని స్థితికి దిగజారారని 'అసర్' సంస్థ నివేదికను ఉటంకించారు. నాడు-నేడు పేరుతో రంగులేసుకుని వేల కోట్లు దిగమింగారని, ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టి వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని మండిపడ్డారు.

ఆస్తులు తాకట్టు పెట్టింది మీరు కాదా?

పీపీపీ పేరుతో ఆస్తులు దోచిపెడుతున్నారంటూ వైసీపీ చేస్తున్న విమర్శలను రవీంద్ర తిప్పికొట్టారు. రాష్ట్ర ఆస్తులను, చివరికి తాగుబోతులను కూడా తాకట్టు పెట్టి అప్పులు తెచ్చిన ఘనత జగన్‌దేనని ఆరోపించారు. గంగవరం, కాకినాడ, కృష్ణపట్నం పోర్టులను ప్రైవేటుకు కట్టబెట్టారని, అమరావతి భూములను తాకట్టు పెట్టారని గుర్తు చేశారు. ఒక్క విశాఖలోనే కలెక్టరేట్‌తో సహా 13 కీలక ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి రూ.1600 కోట్లు అప్పు చేశారని, దీనిని ప్రజాధనం దుర్వినియోగం అంటారని అన్నారు.

వ్యవస్థల విధ్వంసం, అరాచక పాలన

జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో వ్యవస్థల విధ్వంసం తప్ప రాష్ట్రానికి చేసిందేమీ లేదని మంత్రి అన్నారు. ప్రజావేదిక కూల్చివేతతో మొదలుపెట్టి, అమరావతిని చంపి, పోలవరాన్ని నాశనం చేశారని విమర్శించారు. బడుగు బలహీన వర్గాలపై దాడులు, ప్రశ్నించిన వారిపై హత్యలతో రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేశారని ఆరోపించారు. మద్యంపై వేల కోట్లు దండుకుని, ఆ ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టారని అన్నారు. చివరికి ఆంధ్రుల హక్కు అయిన విశాఖ ఉక్కును అమ్మేయడానికి కూడా ప్రయత్నించిన నీచుడు జగన్ అని, ఈ దుర్మార్గాలను నాటి సీఎస్ ఎల్వీ సుబ్రహ్మణ్యమే బట్టబయలు చేశారని పేర్కొన్నారు. "చిన్నప్పుడు చదువుకున్న శాకాహారిగా మారిన మొసలి కథలా వైసీపీ నేతల కబుర్లు ఉన్నాయి. అడుగడుగునా అరాచకాలకు పాల్పడి ఇప్పుడు నీతులు చెప్పడం సిగ్గుచేటు" అని కొల్లు రవీంద్ర తీవ్రంగా విమర్శించారు.


## తిరుచిరాపల్లి ఈస్ట్ ఎమ్మెల్యే పదవికి విజయ్ రాజీనామా

చెన్నై: తమిళనాడు ముఖ్యమంత్రి, టీవీకే అధినేత విజయ్ ఆదివారం తిరుచిరాపల్లి ఈస్ట్ నియోజకవర్గ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. శాసనసభ కార్యదర్శి డాక్టర్ కె.శ్రీనివాసన్‌ను మంత్రులు కేఏ సెంగొట్టైయన్, పి వెంకటరామణన్ కలిసి విజయ్‌కు సంబంధించిన రాజీనామా పత్రాన్ని అందజేశారు. తమిళనాడు ఎన్నికల్లో విజయ్ పెరంబూర్, తిరుచిరాపల్లి ఈస్ట్ అసెంబ్లీ స్థానాల నుంచి గెలిచారు. ఒక అభ్యర్థి రెండు స్థానాల్లో గెలిస్తే ఒక స్థానంలో కొనసాగాలని 1951 ప్రజాప్రాతినిధ్య చట్టం పేర్కొంటోంది. దీంతో పెరంబూర్ నుంచి కొనసాగాలని విజయ్ నిర్ణయం తీసుకున్నారు. అంతకుముందు, విజయ్ తమిళనాడు 13వ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం చెన్నైలోని చరిత్రాత్మక ఫోర్ట్ జార్జ్ సచివాలయంలో బాధ్యతలు చేపట్టారు. ప్రమాణ స్వీకారం అనంతరం విజయ్ మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం కొత్త ప్రారంభానికి, నిజమైన లౌకిక, సామాజిక న్యాయ యుగానికి నాంది అవుతుందని చెప్పారు. సినీ జీవితాన్ని వదిలి ప్రజల రుణం తీర్చుకునేందుకు రాజకీయాల్లోకి వచ్చానన్నారు. తాను రాజ కుటుంబం నుంచి రాలేదని తెలిపారు.

సీఎం విజయ్ సమీక్షా సమావేశం

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అంతకుముందు విజయ్ చెన్నైలోని సలై రోడ్డులో ఉన్న పెరియార్ స్మారక స్థూపం వద్ద నివాళులు అర్పించారు. మరోవైపు, తమిళనాడు అసెంబ్లీ తాత్కాలిక స్పీకర్‌గా టీవీకే నాయకుడు ఎంవీ కరుప్పయ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్, ముఖ్యమంత్రి విజయ్ పాల్గొన్నారు. త్వరలోనే విజయ్ శాసనసభలో బలాన్ని నిరూపించుకోనున్నారు.

## కేరళం సీఎం అభ్యర్థి ఫిక్స్.. రాహుల్ గాంధీ గ్రీన్ సిగ్నల్..?



తిరువనంతపురం: కేరళంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూటమి ఇటీవల జరిగిన ఎన్నికల్లో భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. అయితే ఫలితాలు వెలువడి దాదాపు వారం రోజులు గడుస్తోన్నా ఇంకా ముఖ్యమంత్రి ఎవరనే విషయం తేలలేదు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేరళం ముఖ్యమంత్రి అభ్యర్థిగా కేసీ వేణుగోపాల్ వైపు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే నివాసంలో జరిగిన అధికారిక భేటీకి ముందే రాహుల్ గాంధీ కేసీ వేణుగోపాల్‌తో విడిగా సమావేశమైనట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి పదవి అంశమై ఇరు నేతలు సుదీర్ఘంగా చర్చలు జరపునున్నట్లు సమాచారం. కాగా కేరళం ముఖ్యమంత్రి విషయంలో కాంగ్రెస్ నేతల మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. వీడీ సతీశన్, రమేష్ చెన్నితల, కేసీ వేణుగోపాల్, శశిథరూర్‌లు సీఎం అభ్యర్థులుగా ప్రచారం జరిగింది. కాగా ఇటీవల వేణుగోపాల్‌కు వ్యతిరేకంగా కేరళలో పోస్టర్లు వెలిశాయి. దీని వెనుక సతీశన్ హస్తం ఉందనే ఆరోపణలు రావడంతో రాహుల్ గాంధీ ఆయనను నేరుగా ప్రశ్నించారు. వేణుగోపాల్ సీఎం కావడాన్ని తాను వ్యతిరేకిస్తున్నట్లు సతీశన్ అంగీకరించారు. మట్నదటి నుంచి వేణుగోపాల్ ఎంపికను మరో కీలక నేత వీడీ సతీశన్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. వేణుగోపాల్ తన పదవిని ఉపయోగించి గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని అధిష్టానం వద్ద సైతం ఫిర్యాదు చేశారు. కాగా సతీషన్, రమేష్ చెన్నితల వంటి స్థానిక నేతలకు కేరళలో మంచి పట్టు ఉంది. ముఖ్యంగా ముస్లిం లీగ్ మద్దతు సైతం సతీశన్‌కు ఉన్నట్లు తెలుస్తోంది. కాగా ఇంత బలంగా సతీశన్ ఉన్నప్పటికీ కాంగ్రెస్ హైకమాండ్ కేసీ వేణుగోపాల్ వైపే మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. రాబోయే రెండు రోజుల్లో పార్టీ శ్రేణులను ఒప్పించి కేసీ వేణుగోపాల్‌ను ముఖ్యమంత్రిగా ప్రకటించే దిశగా హైకమాండ్ ప్రయత్నాలు సైతం చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే స్థానిక నేతల వ్యతిరేకతను కాంగ్రెస్ ఎలా అధిగమిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. కాగా 140 స్థానాలు ఉన్న కేరళ అసెంబ్లీలో యూడీఎఫ్ కూటమి 102 సీట్లు గెలుచుకుంది. ఇందులో కాంగ్రెస్ 63, ఐయూఎంఎల్ 22 సీట్లు సాధించిన సంగతి తెలిసిందే.

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

జనరల్ న్యూస్

సోమవారం - 11 -మే -2026

## పది పరీక్షల్లో రాష్ట్ర 4 వ ర్యాంక్ విద్యార్థికి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సన్మానం



నంద్యాల, నేటి శుభోదయ ::: నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడ్యాల మండలం ముచ్చుమర్రి గ్రామంలో గౌండ మా భాష కుమారుడు 10వ తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలలో 596 మార్కులు సాధించి స్టేట్లో ఫోర్త్ ర్యాంకు వచ్చిన సందర్భంగా విద్యార్థి షేక్. ముర్తుజావలిని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి శాలువతో సత్కరించి అభినందించారు. తండ్రి గౌండ పనిచేసుకుంటూ చదువు చెప్పించడం మంచి నిర్ణయమని, తల్లిదండ్రుల కష్టం చూసి భవిష్యత్ లో విద్యార్థి ముర్తుజావలి ఇంకా ఉన్నతమైన చదువులు చదివి తల్లిదండ్రులకు, మన ముచ్చుమర్రి గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.

## "ఆరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ వేడుకలు"



తాడేపల్లిగూడెం మే 10 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ):::ప్రపంచంలో మధురమైనది తల్లి ప్రేమ. అందుకే విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం నందు అరా ఫౌండేషన్ వ్యవస్థాపకులు కరిబండి రామకృష్ణ ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో యోగా బంధువులందరూ వారి పిల్లల తో పాటుగా వారి మాతృమూర్తులకు పాదపూజ, పాదాభివందనం చేసి పూలతో, సాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా యోగా బంధువులు మాట్లాడుతూ తల్లితో వారికున్న ఎమోషనల్ భావాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా యోగా బంధువులు కరిబండి రామకృష్ణ చేస్తున్న ఇటువంటి ఉన్నత విలువలతో కూడిన కార్యక్రమాలు సమాజంలో ప్రతి ఆడపిల్ల ను కూడా అమ్మ గా చూడాలని, వారు వివరించే తీరు పిల్లల్లో తల్లిదండ్రుల పట్ల సమాజం పట్ల ఒక ఉన్నతమైన పునాది వేస్తుందని వారిని అభినందించినారు. పెద్ద సంఖ్యలో యోగ సాధకులు పాల్గొన్నారు.

## శ్రీరంగపట్నం శ్రీ విజయ దుర్గ దేవి ఆలయ శంకుస్థాపనలో పాల్గొన్న 'కంబాల శ్రీనివాసరావు..

### - కోరుకొండలో ఆలయాలకు 2 లక్షలు రూపాయలు విరాళం.



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో నిర్వహించిన శ్రీ విజయ దుర్గ దేవి అమ్మవారి నూతన ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలిత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవి అమ్మవారు ఆలయ నిర్మాణానికి సహాయ సహాకారాలు అందిస్తానని అన్నారు. అనంతరం కోరుకొండ రామసేన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మండలంలోని పలు ఆలయాల అభివృద్ధికి 2 లక్షల రూపాయలు విరాళాలు శనివారం అందించారు. వెస్ట్ గానుగూడెం వద్ద ఉన్న శ్రీ భూలోకమ్మ అమ్మవారి ఆలయం చుట్టూ ప్రహరీ నిర్మాణానికి లక్ష రూపాయలు విరాళం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. గతంలో అలయం చుట్టు ప్రహరీ నిర్మాణానికి సహాయం అందించాలని, కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాసరావుని కోరారు. అప్పుడు ఆలయ అభివృద్ధి లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. దీనిలో భాగంగా లక్ష రూపాయలు నగదును కమిటీ సభ్యులకు అందించారు. అలాగే శ్రీరంగపట్నం గ్రామంలోని శివాలయం ఆలయ పున:నిర్మాణానికి 50 వేలు రూపాయలు విరాళం అందజేశారు. శ్రీరంగపట్న శివాలయం ఆలయ కమిటీ సభ్యులు గతంలో కంబాల శ్రీనివాసరావు వద్దకు వచ్చి ఆలయ పున:నిర్మాణానికి సహాయం అందించాలని కోరారు. స్పందించిన ఆయన లక్ష రూపాయలు విరాళం ప్రకటించి, మొదటి విడతగా గతంలో 50 వేలు రూపాయలు అందించారు. శనివారం మరో 50, వేలు రూపాయలు విరాళం నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. అదే విధంగా మండలంలోని నర్సాపురం గ్రామంలోని సీతమ్మ చెరువు వద్ద ఉన్న దుర్గమ్మ ఆలయ అభివృద్ధి 50 వేలు రూపాయలు విరాళం అందించారు. ఇటీవలే ఆలయం వద్ద



జరిగిన జాతర మహోత్సవాలు సందర్భంగా కంబాల శ్రీనివాసరావు ఆలయ అభివృద్ధి లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు. మొదటి విడతగా అప్పుడు 50 వేలు రూపాయలు విరాళం అందించారు. మరో 50 వేలు రూపాయలు విరాళం నగదును ఆలయ కమిటీ సభ్యులకు శనివారం అందించారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ఆయా ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## మే 11 న పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ యథావిధిగా నిర్వహణ..'

### - తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి



రాజమహేంద్రవరం, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);ప్రజల సమస్యల తక్షణ పరిష్కారం లక్ష్యంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), భూసంబంధ ఫిర్యాదుల పరిష్కార వేదిక (రెవెన్యూ క్లినిక్) కార్యక్రమాలు సోమవారం (మే 11న) యథావిధిగా జరుగుతాయని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే జిల్లా స్థాయి పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో ఆర్డీవోలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు హాజరై ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో ఉదయం 10 గంటల నుండి అర్జీలు స్వీకరించనున్నట్లు తెలిపారు. అలాగే, డివిజన్ పరిధిలో డివిజన్ పరిపాలన అధికారి, మండల పరిధిలో తహశీల్దార్లు , ఇతర అధికారులు మున్సిపాలిటీ స్థాయిలలోనూ సంబంధిత అధికారులు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు . ప్రజలు తమకు సమీపంలోని కార్యాలయాలలో వినతులు అందజేయవచ్చని ఆమె సూచించారు.ప్రజలు ఎవవనిశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ఆన్లైన్లో ద్వారా కుడా ఫిర్యాదులు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 95523 00009 నంబరుకు ఫిర్యాదులను పంపవచ్చని చెప్పారు. వివరాల కోసం 1100 టోల్ ఫ్రీ నంబర్ కూడా అందుబాటులో ఉందన్నారు.

## నేడు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక


### - మీకోసం నిర్వహిస్తాం-కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



మచిలీపట్నం, మే 10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) ఈ నెల 11వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడానికి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మండల, మున్సిపల్ స్థాయిలకు ప్రభుత్వం వికేంద్రీకరించినట్లు కలెక్టర్ తెలిపారు.ఇందులో భాగంగానే జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా మీకోసం - ప్రజా సమస్యల పరిష్కార వేదిక-కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వివరించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో అందజేయవచ్చన్నారు. మీకోసం --ప్రజా సమస్యల పరిష్కార వేదిక కాల్ సెంటర్ నంబర్ 1100 కు ప్రజలు ఎవరైనా సరే కాల్ చేసి అర్జీ నమోదు చేసుకోవడంతోపాటు వారి అర్జీ స్థితిని తెలుసుకోవచ్చన్నారు. అలాగే అర్జీదారులు మీకోసం .ఏపీ .గవర్నమెంట్ .ఇన్ వెబ్ సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు.ఆర్టీవో కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ లు కూడా యథా విధంగా జరుగుతాయన్నారు.కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసినదిగా కలెక్టర్ కోరారు.

## 'నేటి శుభోదయ' కథనంతో కదిలిన విద్యుత్ శాఖ

### ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తుతో బోర్‌కు విద్యుత్ పునరుద్ధరణ



పులిచెర్ల, మే 10,(నేటి శుభోదయ) :చిత్తూరు జిల్లా, పులిచెర్ల మండలం, మత్తుకువారిపల్లెలో తాగునీటి బోర్‌కు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ 10 నెలల క్రితం దెబ్బతినడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బోర్ పనిచేయకపోవడంతో తాగునీటి కోసం మహిళలు, గ్రామస్తులు అవస్థలు పడుతున్న పరిస్థితిని "నేటి శుభోదయ" దినపత్రిక కథనంగా ప్రచురించింది. ఈ కథనానికి స్పందించిన విద్యుత్ శాఖ ఏఈ (కల్లూరు) పురుషోత్తం వెంటనే సిబ్బందితో గ్రామానికి చేరుకుని ట్రాన్స్ఫార్మర్‌ను మరమ్మత్తు చేయించారు. దీంతో బోర్‌కు మళ్లీ విద్యుత్ సరఫరా అందడంతో తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది.వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించిన ఏఈ పురుషోత్తం మరియు విద్యుత్ శాఖ సిబ్బందికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చిన "నేటి శుభోదయ" దినపత్రికను గ్రామస్తులు అభినందించారు.

నేటి శుభోదయ దినపత్రిక స్పందనకు వందనం

## జనసేన సీనియర్ నాయకులు బాలనేని శ్రీనివాసులు రెడ్డి కలిసిన

### రాయచోటి జనసేన సమన్వయకర్త మయాన మహమ్మద్ అలీ పఠాన్ పప్పిరెడ్డి మహేశ్వర్ రెడ్డి



రాయచోటి నేటి శుభోదయ దినపత్రిక మే,10: తిరుపతి పట్టణంలో నిర్వహించిన జనసేన పార్టీ కమిటీ సభ్యుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొనడానికి తిరుపతి పట్టణానికి విచ్చేసిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు బాలినేని శ్రీనివాసులు రెడ్డి మై ఫోర్స్ మహేష్ అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త మయాన మహమ్మద్ అలీ పఠాన్ నాయకులు పప్పిరెడ్డి మహేశ్వర్ రెడ్డి పుష్పగుచ్చం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిశారు. రాయచోటి నియోజకవర్గం వ్యాప్తంగా జనసేన పార్టీ బలోపేతంపై చర్చించడం జరిగింది. అనంతరం రాష్ట్రంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు, కడప జిల్లాల పిఓసిలు, ముఖ్యనాయకులతో ఆ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికలు, డిలిమిటేషన్ కమిటీ సభ్యులైన మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే జంగాలపల్లి శ్రీనివాసులు, అహుడా ఛైర్మన్ టిసి వరుణ్ లు శనివారం ఉదయీ ఇంటర్నేషనల్ హోటల్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మున్సిపల్ కార్పోరేషన్, మున్సిపాల్టీలు, నగర పంచాయితీల్లో జరుగుతున్న వార్డులు, డివిజన్ల డిలిమిటేషన్ పై చర్చించారు. జనసేన బలంగా ఉండే వార్డులు, డివిజన్లు గుర్తించాలని వాటిలో ఎమైనా మార్పులు చేర్పులు చేయాల్సి ఉంటే వాటి వివరాలను కమిటికి అందించాలని మాజీ మంత్రి బాలినేని తెలిపారు. అతి త్వరలో అన్నమయ్య జిల్లాలో కూడా కమిటీ సమావేశం నిర్వహించి పార్టీ అధిష్టానం మేరకు రాయచోటి నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన జనసేన నాయకులకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తు కూటమి ప్రభుత్వంలో కూడా నామినేటెడ్ పదవుల్లో కూడా సమూచిత స్థానం కల్పిస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత అధ్యక్షులు జయరాం చిన్నారి జనసేన నాయకులు బుల్లెట్ విజయ్, నిమ్మనపల్లి పవన్ కుమార్, వీర మహిళ భవ్య తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా లోని పెన్ స్టేట్ యూనివర్సిటీ - స్మీల్ కాలేజ్ ఆఫ్ బిజినెస్ జరిగిన తన

### కుమార్తె స్నాతకోత్సవ వేడుకల్లో కుటుంబ సభ్యులతో పాల్గొన్న రాష్ట్ర ప్రధాని కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డిలి



రాయచోటి నేటి శుభోదయ దినపత్రిక మే,10: అమెరికా లోని పెన్సిల్వేనియా రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన పెన్ స్టేట్ యూనివర్సిటీ- స్మీల్ కాలేజ్ ఆఫ్ బిజినెస్ నందు నిర్వహించిన స్నాతకోత్సవ వేడుకల్లో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.తన కుమార్తె బ్యాచిలర్ ఆఫ్ డిగ్రీలో సప్లై చైన్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ విభాగంలో పట్టా పొందిన సందర్భంగా నిర్వహించిన కాన్వకేషన్ (స్నాతకోత్సవం) వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులతో యూనివర్సిటీ ప్రాంగణం ఆనందోత్సాహాలతో కళకళలాడింది.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. అమెరికా విశ్వవిద్యాలయాలు కేవలం విద్యను అందించే కేంద్రాలుగానే కాకుండా క్రమశిక్షణ, నిజాయితీ, నిబద్ధత వంటి విలువలను విద్యార్థుల్లో పెంపొందించే మహోన్నత సంస్థలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఒక్కో విశ్వవిద్యాలయం ఒక ప్రత్యేక నగరంలా అభివృద్ధి చెంది వేలాది మంది విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందిస్తున్న తీరు అభినందనీయమన్నారు.అంతర్జాతీయ విద్యాప్రమాణాలను స్థానికంగా పెంపొందించడానికి గతంలో తాము కృషి చేశామన్నారు. కాన్వకేషన్ వేడుకల్లో విద్యార్థుల విజయాలను చూసి తల్లిదండ్రులు గర్వభావంతో,ఆనందోత్సాహాలతో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.

## రాయలచెరువు పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



యాడికి మే 10 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండలంలోని రాయలచెరువు గ్రామంలో గల మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006 విద్యా సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం కన్నుల పండువగా నిర్వహించబడింది. సుమారు రెండు దశాబ్దాల తర్వాత మిత్రులందరూ ఒకే వేదికపైకి చేరుకుని నాటి మధుర స్మృతులను నెమరవేసుకున్నారు.ఈ వేడుకలో భాగంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులైన జయరాములు (ప్రధానోపాధ్యాయులు), ఆనందరావు (తెలుగు), చిన్న పెద్దన్న (గణితం), తుకారం (ఆంగ్లం), రాజేశ్వరి (జీవశాస్త్రం), ఎలిజిబెత్ (హిందీ), డేనియల్ (భౌతికశాస్త్రం), సుధాకర్ (జీవశాస్త్రం), మరియు శివకుమార్ (తెలుగు) లను విద్యార్థులు భక్తిశ్రద్ధలతో ఆహ్వానించి పుష్పమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.పాఠశాల రోజుల్లో తాము చేసిన అల్లరిని, గురువుల క్రమశిక్షణను గుర్తుచేసుకుంటూ విద్యార్థులు భావోద్వేగానికి లోనయ్యారు. ముఖ్యంగా గణిత ఉపాధ్యాయుడు చిన్న పెద్దన్న విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా అడుగులు వేయడం సమ్మేళనంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సుమారు 90 మంది పూర్వ విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. రాజశేఖర్, రమేష్, హరి, అంజి, రవీంద్ర, శోభారాణి, మల్లేశ్వరి తదితరుల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం దిగ్విజయంగా ముగిసింది.

## "ర్యాంకులు ముఖ్యం కాదు విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడమే మా లక్ష్యం..



అక్షర"తాడేపల్లిగూడెం మే 10 (అవినాష్ మారంపూడి నేటి- శుభోదయ):::ర్యాంకుల ముఖ్యం కాదు విద్యార్థుల జీవితాల్లో వెలుగును నింపడమే లక్ష్యంగా పెట్టుకున్నామని అక్షర కరస్పాండెంట్ కృష్ణ వర్మ తెలిపారు. తాడేపల్లిగూడెం పట్టణంలోని వాసవి సొసైటీ ఆధ్వర్యంలో నడపబడుతున్న అక్షర జూనియర్ కాలేజ్, డిగ్రీ కాలేజ్ తరగతులకు త్వరలో ప్రారంభమవుతున్నాయని పత్రిక విలేకరుల సమావేశంలో కరస్పాండెంట్ కృష్ణ వర్మ తెలిపారు. విద్యార్థులకు అందించే విద్యను కార్పోరేట్ విద్యాసంస్థలు వ్యాపారంగా, మార్చేశాయని వందలాదిమంది విద్యార్థుల వద్ద లక్షల్లో ఫీజులు వసూళ్లు చేస్తూ ఒకరికొ, ఇద్దరికో మాత్రమే ర్యాంకులు తెచ్చి చేతులు ఎత్తేస్తున్నాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అక్షర విద్యాసంస్థల్లో ప్రతి విద్యార్థి పై క్షుణ్ణంగా పరిశీలన ఉంటుందని, చదువుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తామని తెలిపారు. జెయిర మెయిన్స్ వంటి పరీక్షలో ర్యాంకులు సాధించడమే మా లక్ష్యం అని ఆయన అన్నారు. డిగ్రీ విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించే విధంగా అర్థమెటిక్, రీజనింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి శిక్షణలో తర్ఫీదు ఇచ్చి ఉద్యోగాలు సాధించేలా కృషి చేస్తామని తెలిపారు. డిగ్రీలో అడ్మిషన్ పొందిన ప్రతి విద్యార్థి ఉద్యోగంతో తో వెళ్లేలా ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శిక్షణ ఇస్తాము అని తెలిపారు. పదవ తరగతిలో 570 మార్కులు దాటిన విద్యార్థికి ఇంటర్లో మొదటి సంవత్సరం పూర్తి రాయితీ కల్పిస్తున్నామని, 550 మార్కులు దాటిన విద్యార్థికి 50%, 500 దాటిన విద్యార్థికి 25 శాతం ఇంటర్ లో ఫీజు రాయితీ కల్పిస్తున్నామని తెలిపారు. ఈ సమాజంలో కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అనంతపురంలో 12న బీసీ రిజర్వేషన్లపై ప్రజాభిప్రాయ సేకరణ

అనంతపురం, మే 10 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గ్రామ మరియు వార్డు సచివాలయాల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారుపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం నియమించిన డెడికేటెడ్ కమిషన్ ఈనెల 12వ తేదీన అనంతపురం జిల్లాలో పర్యటించనుంది. కమిషన్ చైర్మన్ జస్టిస్ ఏ. రాజశేఖర్ రెడ్డి మరియు సభ్యుల బృందం మే 12, 2026 (మంగళవారం) ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంట వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలోని రెవెన్యూ భవనంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనున్నారు.ఈ పర్యటనలో భాగంగా బీసీ రిజర్వేషన్లకు సంబంధించి జిల్లాలోని వివిధ కుల సంఘాల నాయకులు, మేధావులు, ప్రజా ప్రతినిధులు మరియు సామాన్య ప్రజల నుండి కమిషన్ నేరుగా వినతులు, సూచనలు మరియు అభిప్రాయాలను స్వీకరించనుంది. జిల్లాలోని ఆయా వర్గాల ప్రతినిధులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని, తమ విజ్ఞాపనలను కమిషన్‌కు అందజేయాలని అధికారులు కోరారు. పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు జారీ అయ్యాయి...

## ఊరూరా పాలేటమ్మ జాతర వైభవం



పులిచెర్ల, మే 10,(నేటి శుభోదయ) :పులిచెర్ల మండలం కే.కొత్తపేట గ్రామంలో గ్రామదేవత శ్రీ పాలేటమ్మ గంగ జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా కొనసాగుతున్నాయి. మూడు పంచాయతీల పరిధిలోని సుమారు 30 గ్రామాల్లో అమ్మవారి ఊరేగింపులు నిర్వహిస్తుండగా భక్తులు భారీగా పాల్గొంటున్నారు.ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో అమ్మవారిని ఊరేగింపుగా తీసుకెళ్తుండగా గ్రామస్తులు కర్పూర హారతులు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలుకగా యువకులు డప్పులు, కోలాటాలతో జాతరలో ఉత్సాహాన్ని నింపుతున్నారు. ఆదివారం రాయవారిపల్లె పంచాయతీ పరిధిలో అమ్మవారి ఊరేగింపు ఘనంగా జరిగింది. సోమవారం పోశంవారిపల్లి, మంగళవారం ఎల్లంకివారిపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఊరేగింపులు కొనసాగనున్నాయి.మంగళవారం సాయంత్రం గ్రామదేవత ఆలయం వద్ద పొంగళ్ళు, ప్రత్యేక పూజలు, మహా మంగళహారతితో జాతర ముగియనుంది.

## గోసాలలోని బంధం వృద్ధ మహిళల ఆశ్రమంలో మదర్స్ డే వేడుకల్లో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ తో కలిసి పాల్గొన్న హోంమంత్రి వంగలపూడి అనిత



పెనమలూరు, మే 10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) నిస్వార్థమైన ప్రేమకు నిలువుటద్దం అమ్మ,బిడ్డల ఎదుగుదల కోసం తన జీవితాన్నే ధారబోసే ప్రతి తల్లికీ మాతృ దినోత్సవ శుభాకాంక్షలని హోంశాఖా మంత్రి వంగలపూడి అనిత అన్నారు.ఆదివారం పెనమలూరు నియోజకవర్గం లోని గోసాల గ్రామంలో వృద్ధ మహిళల ఆశ్రమంలో మదర్స్ డే సందర్భంగా రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత, ఎమ్మెల్యే బోడె ప్రసాద్ వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి, చీరలు, పండ్లు పంపిణీ చేసిన అనంతరం మాట్లాడుతూ పిల్లలకు దూరంగా ఉంటున్న ఈ తల్లితండ్రుల ఆశీర్వాదం తీసుకోవడం నా అదృష్టమని,తల్లి బిడ్డను కనడానికి పడే ప్రసవ వేదన వర్ణనాతీతమన్నారు.మాతృమూర్తుల విలువ తెలియడం కోసం నా పిల్లల్ని కూడా ఇక్కడకు తీసుకువచ్చానన్నారు.తల్లితండ్రులను గౌరవించడంలో అందరికి నారా లోకేష్ ఆదర్శం అన్నారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూప్రతి ఒక్కరు మహిళలను గౌరవించుకోవాలని, మహిళలందరికీ మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.మదర్స్ డే సందర్భంగా హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత వృద్ధుల ఆశ్రమంలో బిడ్డలకు దూరంగా ఉంటున్న తల్లిలు ఆశీర్వచనం తీసుకోవడానికి వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు.కన్నతల్లిని గౌరవించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి



పైన ఉంది, కన్న బిడ్డలు వృద్ధాప్యంలో వృద్ధాశ్రమాలల్లో చేర్చకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.సాంకేతికంగా మనం ఎంత అభివృద్ధి సాధించిన, మానవతా విలువలు పాటిస్తూ కన్నవారి రుణం తీర్చుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అనుములు ప్రభాకర్ గారు కోయ ఆనందప్రసాద్ మాబు సుభాని సంఘపు రంగారావు కోనేరు కోటేశ్వరరావు దేవినేని రాజా జడ వెంకటేశ్వరావు కోనేరు సాంబశివరావు కోనేరు వెంకటేశ్వరరావు పీత గోపీచంద్ కొమ్మినేని శ్రీనివాసరావు వల్లే నరసింహారావు ఎందువ రాంబాబు బొమ్మసాని శ్రీనివాసరావు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ అందాలన్నదే మా లక్ష్యం..

### ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తాం..' - కోరుకొండ మండలం రాఘవపురం గ్రామంలో ఉపాధి హామీ శ్రామికులతో మమేకమైన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ'



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గ అభివృద్ధి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ రాఘవపురం గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు నిర్వహిస్తున్న శ్రామికులను క్షేత్రస్థాయిలో కలిసి, వారి యోగక్షేమాలను మరియు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధి హామీ శ్రామికులతో నేరుగా మాట్లాడిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వారికి అందుతున్న వేతనాలు, పని ప్రదేశంలో కల్పిస్తున్న కనీస సౌకర్యాల గురించి ఆరా తీశారు. శ్రామికులు తమ దృష్టికి తెచ్చిన పలు సమస్యలపై స్పందిస్తూ, ఉపాధి హామీ శ్రామికులకు పని వేళల్లో ఏ విధమైన ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. గ్రామ పర్యటనలో భాగంగా ఎస్సీ, మరియు బీసీ వర్గాలకు ప్రత్యేకంగా స్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఎమ్మెల్యేని కోరారు. దీనిపై ఆయన తక్షణమే సానుకూలంగా స్పందించి, సంబంధిత రెవెన్యూ అధికారులతో ఫోన్లో మాట్లాడారు. స్మశాన వాటికలకు అవసరమైన స్థలాలను పరిశీలించి, వెంటనే కేటాయింపులు జరిగేలా చూడాలని మరియు దానికి సంబంధించిన ఇతర ఇబ్బందులను పరిష్కరించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో విద్యుత్ హెచ్చుతగ్గులు వోల్టేజ్ సమస్యలు అధికంగా ఉన్నాయని, దీనివల్ల గృహోపకరణాలు దెబ్బతినడమే కాకుండా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎమ్మెల్యే బలరామకృష్ణ విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి, త్వరితగతిన సమస్యను పరిష్కరించి గ్రామ ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం



గ్రామస్తులతో సమావేశమైన ఎమ్మెల్యేకి స్థానిక ప్రజలు తమ గ్రామంలోని డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీరు మరియు ఇతర మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ.. 'ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికీ అందాలన్నదే మా లక్ష్యం. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తాం' అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వంచుల పంచాయతీ కొత్తపాలెంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



గూడెం కొత్తవీధి,నేటి శుభోదయ, మే 10:గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయతీ కొత్తపాలెం గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం ఉత్సాహభరితంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎం.వి.వి ప్రసాద్, జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్ హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడలను అలవర్చుకోవడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత, స్నేహభావం పెంపొందుతాయని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే క్రీడా పోటీలు యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. టోర్నమెంట్‌లో పాల్గొంటున్న అన్ని జట్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ క్రీడాస్ఫూర్తితో ఆడి విజయాలను సాధించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పొత్తూరు కొండలరావు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి నాగమణి, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు విష్ణుమూర్తి, పిఎసిఎస్ చైర్మన్ ముట్టడం నూకరాజు, ముర్ల కోటి బాబు, కూడ మధు కుమార్,మొట్టడం రామకృష్ణ , జనసేన నాయకులు అరడ కోటి, వనపల ఈశ్వరరావు, టిడిపి నాయకులు రిమల పాల్ , గ్రామ పెద్దలు, టిడిపి--జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింధూర అలంకరణలో శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి

### - మే 14న శ్రీ స్వామి వారికి అంగరంగ వైభవంగా నగరోత్సవం



ఒంగోలు, నేటి శుభోదయ ::: ఒంగోలు సుందర నగరం మంగమూరు రోడ్డు లోని జగద్గురు కంచి కామకోటి పీఠపాలిత శ్రీ పంచముఖ ఆంజనేయ రాఘవేంద్ర సాంస్కృతిక సంఘం (హనుమన్నావతార క్షేత్రం) లో మే 8వ తేదీ నుండి 14వ తేదీ వరకు నిర్వహిస్తున్న శ్రీ హనుమత్ జయంతి మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా 10వ తేదీ ఆదివారం శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామివారు సింధూర అలంకరణలో భక్తులను అనుగ్రహించారు. ఉదయం 5 గంటలకు స్వామివారికి సుప్రభాత సేవ, పుష్పక్సేన పూజ, పుణ్యాహవాచనం, అగ్ని ధ్యానం, నవకలశ ఆరాధన, ఉక్త ఉత్సవం, విశేష మన్య సూక్త హోమం, పూర్ణాహుతి, సహస్రనామార్చన, యాజమాన ఆశీర్వచనం కార్యక్రమాలను ఆలయ అర్చకులు రత్నాకరమ్రమ మనోహర్ కళ్యాణ్, రత్నాకరం ఈశ్వర అనంత కార్తీక్ లు శాస్త్రోక్తంగా నిర్వహించారు.సాయంత్రం 6 గంటలకు నిర్వహించిన కార్యక్రమంలో స్వామివారికి సహస్రనామార్చన తీర్థప్రసాద వితరణ చేశారు. 11వ తేదీ సోమవారం శ్రీ స్వామివారు చందన అలంకారభూషితులై భక్తులకు అనుగ్రహిస్తారని,




12 మంగళవారం శ్రీ స్వామి వారికి లక్ష మల్లెలకుసుమార్చన, 13వ తేదీ సూచన సమేత శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వారికి విశేష కళ్యాణం ఉత్సవం 14వ తేదీ గురువారం అంగరంగ వైభవంగా స్వామివారికి నగరోత్సవం జరుగుతుందని ఆలయ కమిటీ కార్యదర్శి నూనె రామాంజనేయులు తెలిపారు.ఆలయ కమిటీ అధ్యక్షులు గూడ రామ్మోహన్, ఉపాధ్యక్షులు తరిమెల వెంకట శేషశర్మ, కార్యదర్శి నూనె రామాంజనేయులు, మరియు వీరేపల్లి కోటిరెడ్డి, కొత్తూరి కోటేశ్వరరావు, తురగా శ్రీనివాస్, తిప్పారెడ్డి కోటిరెడ్డి, వెలగపూడి వెంకట చలపతిరావు, సోమేపల్లి వెంకటేశ్వర్లు, విన్నకోట సాయితేజ, సముద్రాల శివశంకర్ లు కార్యనిర్వహణ చేశారు.ఆలయమునకు పెద్ద సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని శ్రీ స్వామివారి ప్రసాదమును స్వీకరించారు.

## గ్రామాలలో మౌలిక వసతులు కల్పనకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

### -పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్



పెనమలూరు, మే 10( అజయ్ నారగాని - నేటి శుభోదయ )గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని వణుకుర్రు గ్రామంలోని ఆర్. బి. కే. సమీపంలో కోటి 33 లక్షల నిధులతో నిర్మించిన బిటి రోడ్లను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో గత వైసిపి ప్రభుత్వం లో ఇళ్ల స్థలాల పంపిణీలు అతిపెద్ద కుంభకోణం జరిగిందని ఆరోపించారు.నివాసయోగ్యం గాని ఊరు చివర ప్రాంతాలలో ఇళ్ల స్థలాలు ఇచ్చి పేద ప్రజలను మోసం చేశారన్నారు. ఇల్లు కట్టుకునే వారికి



ఎటువంటి మౌలిక వసతులు కల్పించకపోవడంతో అప్పు చేసి ఇల్లు కట్టుకున్న వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాలలో, నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలలో అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందన్నారు.నూతనంగా ఇల్లు నిర్మించుకునే వారికి, కూటమి ప్రభుత్వం వచ్చే రెండు నెలల్లో కొత్త లోన్లు ఇస్తున్నామని, ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనుములు ప్రభాకర్, కోయ ఆనంద ప్రసాద్, కొమ్మినేని శ్రీనివాస్, సుంకర రమేష్ కాసర్నేని మురళి, మాబు సుభాని, అబ్దుల్ సలాం, పీత గోపీచంద్,ఏ కుల విజయంద్ర, సంఘపు రంగారావు, వల్లి నరసింహారావు, ఎందువ రాంబాబు, కాసర్నేని రాము,బొమ్మసాని శ్రీనివాసరావు,డి ఈ శ్రీనివాస్ పాల్గొన్నారు. కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన ఇంద్రకీలాద్రి

**విజయవాడ, మే 10 (నేటి శుభోదయ):- శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి**



**దేవస్థానంలో వేసవి సెలవులతో పాటు ఆదివారం కావడంతో భక్తుల రద్దీ గణనీయంగా పెరిగింది.**

**భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఈ.ఓ సీనా నాయక్ ఆలయ పరిసరాల్లో ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. ఈఓ ఘాట్ రోడ్, క్యూ లైన్లు, ఆలయ అంతర్భాగాలను సందర్శించారు. భక్తులతో మాట్లాడి దర్శన ఏర్పాట్లపై ఆరా తీశారు. రద్దీ ఎక్కువగా ఉన్నప్పటికీ, దర్శనం సాఫీగా సాగుతున్న తీరుపై భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఎండ తీవ్రత దృష్ట్యా భక్తుల కోసం ఏర్పాటు చేసిన తాగునీటి సౌకర్యాలను, చలివేంద్రాలను పరిశీలించారు. చలివేంద్రాల వద్ద నిరంతరం మజ్జిగ, తాగునీరు అందుబాటులో ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. కొండపైకి భక్తులను చేరవేసే రవాణా వ్యవస్థను పర్యవేక్షించి, వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా తగిన సూచనలు చేశారు. వేసవి రద్దీ దృష్ట్యా, సామాన్య భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించే ఉద్దేశంతో ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు అంతరాలయ దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేశారు. మధ్యాహ్నం 2:00 గంటల తర్వాత తిరిగి అంతరాలయ దర్శనాలకు భక్తులను అనుమతించారు. ఆలయానికి సంబంధించి హుండీ కానుకల లెక్కింపు కార్యక్రమం ఈ నెల 18 న ఇంద్రకీలాద్రి పైనున్న మహా మండపం 6వ అంతస్తులో నిర్వహించబడుతుందని ఈఓ తెలియజేశారు.**

## పి-4 పథకం ద్వారా తోపుడు బండ్లు, టిఫిన్ బండ్లు, ఇస్త్రీ బండ్ల ను తన సొంత నిధులతో ఏర్పాటు చేసి లబ్దిదారులకు అందజేసిన బొండా రవితేజ



విజయవాడ, మే 10 (నేటి శుభోదయ):- ఆజిత్ సింగ్ నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా రవితేజ తన సొంత నిధులతో, మార్గదర్శిగా పి-4 పథకం ద్వారా పలువురు అర్జీదారులకు 4 తోపుడు బండ్లు, 4 టిఫిన్ బండ్లు,2 ఇస్త్రీ బండ్లను పంపిణీ చేశారు.ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానిక ప్రజల ప్రశంసలు అందుకుంది, స్వయం ఉపాధి ద్వారా కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఉద్దేశంతో ఈ సహాయం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా బొండా రవితేజ మాట్లాడుతూ "ప్రజలకు రాజకీయ నాయకులు కేవలం హామీలు ఇవ్వడం మాత్రమే కాదు, వారి జీవితాల్లో మార్పు తీసుకురావాలి. నిరుద్యోగ యువత, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఎంతో అవసరం, అందుకే నా జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ,పి-4 పథకం ద్వారా అర్హులైన వారికి ఉపాధి సాధనాలను అందిస్తున్నాం" అని తెలిపారు.ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు స్ఫూర్తితో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా బలపడాలంటే స్వయం ఉపాధి ఎంతో ముఖ్యమని, పేదవారికి అందజేసే ఒక చిన్న సహాయం ఒక కుటుంబానికి పెద్ద అండగా మారుతుంది అని, ఉపాధి ఉంటే కుటుంబంలో ఆనందం, ఆత్మవిశ్వాసం పెరుగుతాయి, యువత ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురు చూడకుండా స్వయం ఉపాధి దిశగా ముందుకు రావాలి వారికి అవసరమైన సహాయం అందించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటాం అని రవితేజ పేర్కొన్నారు.అలాగే ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకొని, అవసరమైన చోట సహాయం అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు, సేవే లక్ష్యంగా ముందుకు సాగుతూ సెంట్రల్ నియోజకవర్గ ప్రజలకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమ జీవనోపాధికి ఉపయోగపడే విధంగా తోపుడు బండ్లు, టిఫిన్ బండ్లు, ఇస్త్రీ బండ్లు అందించడం పట్ల రవితేజ కు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ఘంటా కృష్ణమోహన్, పిరియ సోమేశ్వరరావు, మాజీ కార్పొరేటర్ పైడి తులసి, కూర్మాపు దుర్గారావు, తెగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## సేవా, సహాయం చేసే గుణాన్ని అలవరచుకోవాలి, పేద విద్యార్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, మే 10 (నేటి శుభోదయ):- మన దగ్గర ఉన్న దాంట్లోనే తోటి వారికి సహాయం చేసే గుణాన్ని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. ఆదివారం ఉదయం బందరురోడ్డు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం ఆవరణలోని విజయవాడ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రారంభించి స్టేడియంలోని వారికి మజ్జిగ పంపిణీ చేశారు. అనంతరం 90 మంది పేద విద్యార్థులకు ఒకొక్కరికి రూ.2 వేలు చొప్పున ఉపకార వేతనాలను గద్దె అందచేశారు. ఈ సందర్భంగా గద్దె మాట్లాడుతూ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమన్నారు. వాకింగ్ చేసే వారంతా ఒక అసోసియేషన్ గా ఏర్పడి ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ఈ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతి వేసవి కాలంలో మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి, స్టేడియంలోని వారికి మజ్జిగ పంపిణీ చేయడం, విద్యార్థులకు ఉపకార వేతనాలను అందచేయడం అభినందనీయమని చెప్పారు. విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నారని చెప్పారు. ఇటీవల ప్రకటించిన పది, ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ విద్యాసంస్థల్లోని విద్యార్థులు ప్రైవేటు, కార్పోరేట్ విద్యా సంస్థలతో పోటీ పడి అత్యధికంగా మార్కులు సాధించారని చెప్పారు. ప్రభుత్వంతో పాటుగా దాతలు అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని జీవితాన్ని ఉజ్వలంగా మలచుకోవాల్సిందిగా ఎమ్మెల్యే చెప్పారు. అవకాశం ఉన్న వారు నగరంలోని పలు ప్రాంతాల్లో మంచినీరు, మజ్జిగ పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహర్తిని తీర్చాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మోటూరి ప్రభాకరరావు, ప్రధాన కార్యదర్శి ఉయ్యూరు సాంబిరెడ్డి, మజ్జిగ దాత దున్న రత్నం, వనమా విశ్వేశ్వరరావు, బోడి ఆంజనేయ రాజు, జి.సంజీవరావు, బి.రాంబాబు, వై.రామరాజు, కె.శ్రీనివాసరాజు, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ పర్యటన సందర్భంగా పుట్టపర్తిలో ఏర్పాట్లను పరిశీలించిన మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



పుట్టపర్తి, నేటి శుభోదయ :::పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి లో ఏరోనాటికల్ డిఫెన్స్ అకాడమీ పరిశ్రమ ఏర్పాటుకు శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్, యువనేత రాష్ట్ర ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు పర్యటన సందర్భంగా స్థానికంగా చేస్తున్న ఏర్పాట్లను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తోపాటు స్థానిక కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు అధికారులతో కలిసి పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులు మాజీ మంత్రికి వెల్లడించారు. పర్యటన సందర్భంగా సభా వేదిక తో పాటు వాహనాల పార్కింగ్ స్థలం, ప్రజల సభ ప్రాంగణం మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు మీడియాకు గ్యాలరీ తదితరు ఏర్పాట్లపై మాజీమంత్రి డాక్టర్ రఘునాథరెడ్డి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు.c..



## ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



విజయవాడ, మే 10 (నేటి శుభోదయ):- ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను విజయవాడ నగరపాలక సంస్థ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంతో పాటు జోనల్ కార్యాలయంలో కూడా నిర్వహిస్తున్నట్లు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు.విజయవాడ నగరపాలక సంస్థ కు సంబంధించిన సమస్యలన్నీ ప్రజలు తమ దగ్గరలోని కార్యాలయంలో సంప్రదించవచ్చని ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు ఫిర్యాదులను స్వీకరిస్తారని, అధికారులందరూ జోనల్ కార్యాలయలలో తో పాటు ప్రధాన కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటారని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## వృద్ధుల ఆశీస్సులే నాకు గొప్ప బహుమతి- బొండా రవితేజ



విజయవాడ, మే 10 (నేటి శుభోదయ):- 60వ డివిజన్ వాంబే కాలనీలోని అమ్మప్రేమ ఆదరణ వృద్ధాశ్రమం, 63వ డివిజన్ రాజీవ్ నగర్లోని వృద్ధాశ్రమం, పైపుల రోడ్డు ప్రాంతాల్లో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా రవితేజ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వారి సొంత నిధులతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలు ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా బొండా రవితేజ వృద్ధులతో మాట్లాడి వారి ఆరోగ్యం, సంక్షేమం గురించి తెలుసుకున్నారు, అనంతరం వృద్ధులకు భోజనాలను వడ్డించి వారి ఆశీస్సులు పొందారు.అనంతరం రవితేజ మాట్లాడుతూ మా కుటుంబ సభ్యులకు శుభకార్యాలు జరిగినప్పుడు వృద్ధాశ్రమాల్లో ఉన్న పెద్దలతో కలిసి ఆనందాన్ని పంచుకోవడం మా కుటుంబానికి ఆనవాయితీగా వస్తోంది అని, వృద్ధుల ఆశీస్సులు జీవితంలో ఎంతో శుభాన్ని తీసుకొస్తాయని మా నమ్మకం, అందుకే నా జన్మదినోత్సవాన్ని కూడా వృద్ధులతో కలిసి సేవా కార్యక్రమాల మధ్య జరుపుకోవడం నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. సెంట్రల్ నియోజకవర్గ వ్యాప్తంగా తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు,వృద్ధులకు అన్నదానం చేయడం, ప్రజలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం, చిన్నారులకు పుస్తకాలు, పండ్లు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించిన ప్రతి ఒక్కరికీ నేను రుణపడి ఉంటాను అని పేర్కొన్నారు."సమాజంలో సేవా భావం పెరగాలి పుట్టినరోజులు, శుభకార్యాలు కేవలం వేడుకలకే పరిమితం కాకుండా అవసరమైన వారికి సహాయం చేసే విధంగా జరుపుకుంటే సమాజానికి ఎంతో మేలు జరుగుతుంది. ముఖ్యంగా వృద్ధులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని రవితేజ అన్నారు.ఈ సందర్భంగా వృద్ధాశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ వృద్ధుల మధ్యకు వచ్చి ఆప్యాయంగా మాట్లాడి, స్వయంగా భోజనం వడ్డించడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని, యువ నాయకుడు బొండా రవితేజ సేవా దృక్పథం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు, యువత పాల్గొన్నారు.

## రాష్ట్రంలో నేర నియంత్రణలో కృష్ణాజిల్లా పోలీసుల ప్రతిభ

**-మహిళలపై నేరాల నియంత్రణ, శారీరక దాడుల నేరాల నియంత్రణ లో రాష్ట్రంలోనే నెంబర్-1 స్థానంలో కృష్ణాజిల్లా పోలీస్ యంత్రాంగం**

**-సమగ్ర నేర నియంత్రణలో రాష్ట్రవ్యాప్తంగా 4వ స్థానంలో నిలిచిన జిల్లా పోలీస్ శాఖను జిల్లా ఎస్పీ ని ప్రత్యేకంగా అభినందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**



అమరావతి, మే 10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) రాష్ట్రవ్యాప్తంగా నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా భద్రత అంశాల్లో కృష్ణాజిల్లా పోలీస్ శాఖ మరోసారి తన ప్రత్యేక ప్రతిభను చాటుకుంది.జిల్లా ఎస్పీలతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన 7 వ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో కృష్ణాజిల్లా పోలీస్ శాఖ సమగ్ర నేరాల తగ్గింపులో రాష్ట్రంలోనే 4వ స్థానాన్ని సాధించగా, మహిళలపై జరిగే నేరాల తగ్గింపులో మరియు శారీరక దాడులకు సంబంధించిన నేరాల నియంత్రణలో రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచి విశేష గుర్తింపు పొందిందన్నారు. కృష్ణాజిల్లా పోలీస్ శాఖ యొక్క పనితీరు, వారు చేసిన కృషిని రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పోలీస్ శాఖను, జిల్లా ఎస్పీని ప్రత్యేకంగా అభినందించారన్నారు.అనంతరం ఎస్పీ ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా తీసుకుని, నేరాల నివారణకు ముందస్తు చర్యలు, నిరంతర పర్యవేక్షణ, సమర్థవంతమైన బీట్ వ్యవస్థ, మహిళా భద్రతపై ప్రత్యేక దృష్టి, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం వంటి అంశాల వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు.మహిళలపై నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు, అవగాహన కార్యక్రమాలు, శక్తి టీం పర్యవేక్షణ, వేగవంతమైన స్పందన విధానం సమర్థవంతంగా అమలు చేయడం వల్ల మహిళలకు మరింత భద్రతా వాతావరణం కల్పించగలిగామని ఎస్పీ పేర్కొన్నారు. అలాగే శారీరక దాడులు, గొడవలు, ఇతర బాడిలీ ఆఫెన్సెస్ తగ్గించడంలో పోలీస్ సిబ్బంది సమన్వయంతో పనిచేయడం విశేష ఫలితాలను ఇచ్చిందన్నారు.జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని, ఇదే స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా పోలీస్ శాఖ సిద్ధంగా ఉంటుందని ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు.ప్రజల సహకారం, అప్రమత్తత, పోలీస్ శాఖపై నమ్మకం కూడా ఈ విజయాలకు ప్రధాన కారణమని , భవిష్యత్తులో కూడా నేరరహిత సమాజ నిర్మాణానికి కృష్ణాజిల్లా పోలీస్ శాఖ మరింత సమర్థవంతంగా పనిచేస్తారని తెలిపారు.

## నేటి నుండి వైభవంగా శ్రీ సువర్చలా హనుమజ్జయంతి, కళ్యాణోత్సవాలు



బాపట్ల నేటి శుభోదయమే 10 :బాపట్లలోని చారిత్రాత్మక శ్రీ సువర్చలా సమేత ప్రపత్యాంజనేయస్వామివారి దేవాలయంలో 77వ వార్షిక హనుమజ్జయంతి మరియు కళ్యాణోత్సవాలు సోమవారం నుండి బుధవారం వరకు మూడు రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. 1880వ సంవత్సరంలో గట్టుపల్లి వెంకయ్య పంతులు గారిచే నిర్మించబడిన ఈ ఆలయంలో శ్రీ మారుతీరామ బాల భక్త సమాజం ఆధ్వర్యంలో ఈ విశేష పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజైన సోమవారం ఉదయం పంచామృత స్నపనము, విశేష నాగవల్లీ దళార్చన , సింహ వాహన సేవ నిర్వహిస్తారు. రెండో రోజైన మంగళవారం సింధూరార్చన, సామూహిక హనుమాన్ చాలీసా పారాయణ, శేష వాహన సేవతో పాటు సాయంత్రం వేళ విశేషంగా ఉష్ట్ర (ఒంటె) వాహన సేవ జరగనుంది. చివరి రోజైన బుధవారం స్వామివారి శాంతి కళ్యాణోత్సవం, గజ వాహన సేవ, అన్నకూటోత్సవం అత్యంత వేడుకగా నిర్వహించబడును. ఈ సందర్భంగా మధ్యాహ్నం 12:30 గంటల నుండి భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుంది. ప్రతిరోజూ ఉదయం తొమ్మిది గంటలు, రాత్రి ఏడు గంటలకు సామూహిక ఉభయాలు నిర్వహించబడుతాయని, పాల్గొనదలచిన భక్తులు తమ గోత్రనామాలను ముందుగా నమోదు చేసుకోవాలని ఆలయ అర్చకులు వినుకొండ సత్యంబాబు, వినుకొండ భార్గవ ఒక ప్రకటనలో కోరారు. భక్తులందరూ ఈ వేడుకలలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ విజ్ఞప్తి చేసింది.

## రూ.23 కోట్లతో గుడివాడలో పలు అభివృద్ధి పనులు

**- శివారు కాలనీలకు మౌలిక వసతులు-ఎమ్మెల్యే వెనిగండ్ల రాము-గుడివాడలో బీటీ రోడ్ల అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రాము**



గుడివాడ, మే 10 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) పట్టణ లో రూ.23 కోట్లతో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. శివారు కాలనీల్లో మౌలిక వసతులు, ప్రధాన ప్రాంతాల్లో బీటీ రోడ్ల నిర్మాణాలు పూర్తయినట్లు ఆయన వెల్లడించారు. ఆదివారం అధికారులతో కలసి గుడివాడ పట్టణంలో బీటీ రోడ్ల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా నిర్మాణం పూర్తి చేసుకున్న ఆర్డీవో కార్యాలయ రోడ్డును పరిశీలించారు. అనంతరం తుది దశకు చేరుకున్న గౌరీ శంకరపురంలోని చిన్న కార్ల స్టాండ్ రోడ్డు పనులను పరిశీలించగా, పనుల పురోగతిని అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ, "రూ.99 లక్షల సీఆర్డీఏ నిధులతో 6 మీటర్లు ఉన్న ఆర్డీవో కార్యాలయ రోడ్డును 9 మీటర్ల మేర నూతనంగా విస్తరించి అభివృద్ధి చేశామన్నారు.దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని, కేవలం ఐదు మీటర్ల వెడల్పుతో ఇబ్బందులు పడుతున్న చిన్న కార్ల స్టాండ్ రోడ్డును 7 మీటర్ల వెడల్పుతో, డ్రైనేజీ సౌకర్యంతో కలిపి రూ.99 లక్షల సీఆర్డీఏ నిధులతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే డ్రైనేజీ పనులు పూర్తయ్యాయని, మరో మూడు రోజుల్లో బీటీ రోడ్డు నిర్మాణం కూడా పూర్తవుతుంది" అని తెలిపారు. సీఎం స్పెషల్ గ్రాంట్, సీఆర్డీఏ, అర్బన్ గ్రీనరీ, ఇతర రాష్ట్ర ప్రభుత్వ శాఖల నిధులు కలిపి రూ.23 కోట్లతో గుడివాడలో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గతంలో ఏ ప్రభుత్వం పట్టించుకోని శివారు కాలనీలు, పట్టణంలో అంతర్భాగంగా ఉండి పంచాయతీల పరిధిలో ఉన్న ప్రాంతాలలో సైతం రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక వసతులు కల్పించామన్నారు.పట్టణంలో అత్యంత సమస్యాత్మకమైన బైపాస్ రోడ్డు, బస్టాండ్, ఇతర ప్రధాన రహదారుల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చాం" అని వివరించారు. ఇప్పటికే అనేక పనులు పూర్తిగా గాక, ఇతర పనులు నిర్మాణ దశలో ఉన్నట్లు చెప్పారు. త్వరలో పట్టణ వ్యాప్తంగా ఉన్న అంతర్గత రహదారులు, డ్రైనేజీల నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. అయితే కౌన్సిల్ లేకపోవడంతో 15వ ఆర్థిక సంఘం కోట్లాది రూపాయల నిధులు రాకపోవడం అభివృద్ధికి పెద్ద అవరోధంగా మారిందనీ ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టు సమస్యలను పరిష్కరించి గుడివాడ కౌన్సిల్ ఎన్నికలు జరిగేలా ప్రభుత్వం తరఫున కృషి చేస్తున్నామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మున్సిపల్ ఎన్నికలు జరిగి తీరుతాయి" అని ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. గుడివాడను సుందరంగా, ఆదర్శంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందనీ,పట్టణంలో జరిగే అభివృద్ధి పనులు, సుందరీకరణ పనులకు ప్రజలు తమ వంతు సహకారం అందించి భాగస్వాములు కావాలి" అని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు. గుడివాడ అభివృద్ధికి సహకరిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే రాము ప్రజలందరి తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ పర్యటనలో మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్, గుడివాడ పట్టణ టిడిపి అధ్యక్షుడు పంద్రాజు సాంబయ్య, నందివాడ మండల అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు, టిడిపి నాయకులు చేకూరు జగన్మోహన్రావు , మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## బాపట్ల టౌన్ ఎస్సై విజయ్ కుమార్ ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు తనిఖీ నిర్వహించారు




బాపట్ల నేటి శుభోదయ మే 10:బాపట్ల జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వరరావు గారి ఆదేశాలు మేరకు బాపట్ల ట్రావెల్స్ బస్సులు తనిఖీ నిర్వహించారు.బాపట్ల టౌన్ ఎస్సై విజయ్ కుమార్ బాపట్ల పాత బస్టాండ్ నందు ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు వాహన పత్రాలు, సేఫ్టీ ప్రికాషన్స్, బస్సులో డబుల్ డ్రైవర్ మైంటైన్ చేస్తున్నారా లేదా అని తనిఖీ చేసే బస్సులోని డ్రైవర్ కు ప్రయాణికులకు సేఫ్టీ పరంగా బాపట్ల పోలీసు వారు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారు. మరియు ప్రయాణికులకు సేఫ్టీ ప్రికాషన్స్ బోధించారు. బస్సు కి సంబంధించి ఏమైనా సాంకేతిక లోపాలు ఉన్న సురక్షితమైన ప్రాంతంలో బస్సు ఆపి దగ్గరలోని పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించమని చెప్పారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సై విజయ్ కుమార్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

## కాణిపాక క్షేత్రాన్ని దర్శించిన ఎన్నికల కమిషనర్



చిత్తూరు, మే 5,(నేటి శుభోదయ) : శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంను భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దంపతులు ఆదివారం భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థాన అధికారులు ఘన స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి దర్శనానంతరం వేదపండితులు ఆశీర్వచనాలు అందజేయగా, తీర్థప్రసాదాలు సమర్పించారు.అంతకు ముందు కాణిపాకం అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, రాష్ట్ర



ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ తదితరులు కమిషనర్‌కు మర్యాదపూర్వక స్వాగతం తెలిపారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన జ్ఞానేష్ కుమార్, ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటరు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ఓటు హక్కు వినియోగంతో దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఆయన అన్నారు.

## పార్టీ విజయానికి బూత్ లెవల్ ఏజెంట్లే వెన్నెముక మాజీ మంత్రి వెలంపల్లి



విజయవాడ, మే 10 (నేటి శుభోదయ):- పశ్చిమ నియోజకవర్గంలోని 40, 50, 55 డివిజన్ల బూత్ లెవల్ ఏజెంట్ల (దీూా) శిక్షణ తరగతుల ముఖ్య సమావేశం ఆదివారం స్థానిక బ్రాహ్మణ వీధిలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు అధ్యక్షత వహించి, స్పెషల్ సమ్మరి రివిజన్, ఏజెంట్లకు ఎన్నికల విధులపై కీలక దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి ఎన్నికల్లో ఘనవిజయం సాధించడానికి బూత్ లెవల్ ఏజెంట్లు వెన్నెముక వంటివారని కొనియాడారు. క్షేత్రస్థాయిలో ఏజెంట్లు ప్రదర్శించే పనితీరుపైనే పార్టీ గెలుపు ఓటములు ఆధారపడి ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఏజెంట్ తమ బూత్ పరిధిలో పార్టీకి రక్షణ కవచంలా పనిచేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ ప్రక్రియపై ఏజెంట్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. బూత్ లెవల్ అధికారులను (దీూా) ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంలో బాధ్యత తీసుకోవాలన్నారు. ముఖ్యంగా 2002 తర్వాత నమోదైన ప్రతి ఓటర్ ఎన్యుమరేషన్ సర్టిఫికెట్ విషయంలో ఏజెంట్లు క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు.పార్టీని క్షేత్రస్థాయిలో మరింత పటిష్టం చేసేందుకు ప్రతి బూత్‌లో కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని, నాయకులు, కార్యకర్తల మధ్య నిరంతర సమన్వయం ఉండాలని వెలంపల్లి సూచించారు. రానున్న రోజుల్లో పార్టీ ఇచ్చే ప్రతి పిలుపును అందుకుని, ఏజెంట్లు క్రమశిక్షణతో, బాధ్యతాయుతంగా పనిచేసి పార్టీ విజయానికి అహర్నిశలు కృషి చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశంలో శాసనమండలి సభ్యులు, పరిశీలకులు మొహమ్మద్ రుహుల్లా, పశ్చిమ వైసిపి మాజీ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయరెడ్డి, 50వ డివిజన్ వైసిపి అధ్యక్షులు బంక విజయ, పశ్చిమ బూత్ కమిటీల అధ్యక్షులు వడ్డురి యశోధర్, క్లస్టర్ ఇంచార్జ్ వాసా ఆదినారాయణ బాబు, బంక చాము, వైసిపి నాయకులు కొనకళ్ళ విద్యాదరరావు, ఆయా డివిజన్ల బూత్ లెవల్ ఏజెంట్లు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడల వల్లనే ఆత్మవిశ్వాసం,ఐక్యత,క్రీడా స్ఫూర్తి..

**చింతూరు లో అట్టహాసంగా ఉద్యోగస్తుల క్రీడా పోటీలు..**

**ఉద్యోగస్తుల క్రీడా పోటీల్లో పాల్గొన్న కలెక్టర్ దినేష్ కుమార్..**



చింతూరు డివిజన్ నేటి శుభోదయ:ఉద్యోగస్తుల క్రీడా పోటీల్లో భాగంగా చింతూరు డివిజన్ కి సంబంధించిన రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది,ఐటీడీఏ అధికారులు, సిబ్బందికి క్రీడల్లో ఉల్లాసాన్ని నింపే విధంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది అని పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం చింతూరు డివిజన్ కేంద్రంలోని చింతూరు సంత మార్కెట్లో క్రికెట్ టోర్నమెంట్ ను కలెక్టర్ దినేష్ కుమార్ ప్రారంభించారు.అదేవిధంగా ప్రతి సంవత్సరం ఐటీడీఏ అధికారులకు, రెవిన్యూ శాఖ అధికారులకు సిబ్బందికి, అదేవిధంగా వివిధ శాఖలకు సంబంధించిన అధికారులకు సిబ్బందికి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసి ఉద్యోగులలో ఆత్మవిశ్వాసాన్ని నింపే విధంగా



ఎప్పటికప్పుడు ఉల్లాసంగా ఉండేవిధంగా ఇటువంటి క్రికెట్ టోర్నమెంట్ ఎంతగానో ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగుల్లో క్రీడా స్ఫూర్తి, ఐక్యత మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు ఎంతగానో దోహదపడతాయని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు మరియు ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఉద్యోగులు విధి నిర్వహణతో పాటు క్రీడల్లో కూడా పాల్గొనడం ద్వారా మానసిక ఉల్లాసం మరియు శారీరక దృఢత్వం పెరుగుతాయని తెలిపారు.పరస్పర సహకారం,జట్టు భావన పెంపొందించడంలో ఇలాంటి టోర్నమెంట్లు కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు.టోర్నమెంట్‌లో రెవెన్యూ,పోలీస్, విద్య,వైద్య, పంచాయతీరాజ్ తదితర 8 శాఖల జట్లు పాల్గొనడం జరుగుతుందని విజేతలకు ట్రోఫీలు, మెమెంటోలు మరియు ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో చింతూరు ప్రాజెక్ట్ అధికారి శుభం నొక్వాల్,డీఎఫ్ ఓ శివకుమార్ గంగల్, ఓ ఎస్ డి పంకజ్ మీనా, ఎ.ఎస్.పి .బి. హేమంత్,తాసిల్దార్ హుస్సేన్,ఎంపీడీవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి..ప్రాణాలు కాపాడుకోండి..

**రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించిన అధికారులు..**

**కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ అమిత్ భర్ధర్, కలెక్టర్ దినేష్ కుమార్**



చింతూరు డివిజన్ నేటి శుభోదయ:పోలవరం జిల్లాలోని రెండు చక్రాల వాహనదారులు ప్రమాదాలకు గురికాకుండా ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి రెండు చక్రాల వాహనంలో ప్రయాణం చేసే విధంగా జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీస్ సూపర్డెంట్ అమిత్ బర్ధర్ తెలిపారు.రోడ్డు భద్రత లో భాగంగా ఆదివారం చింతూరు లో బైక్ ర్యాలీని జిల్లా ఎస్పీ, కలెక్టర్ ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో ఇద్దరు అధికారులు రెండు చక్రాల వాహనంలో చింతూరులో హెల్మెట్ ధరించాలి,ప్రాణాల నుండి రక్షించుకోవాలని నినాదంతో ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం కొంతమంది వాహనదారులకు జిల్లా కలెక్టర్ వారి చేతులమీదుగా హెల్మెట్లు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చింతూరు ప్రాజెక్ట్ అధికారి శుభం నొక్వాల్,డీఎఫ్ ఓ శివకుమార్ గంగల్, ఓ ఎస్ డి పంకజ్ మీనా, ఎ.ఎస్.పి .బి. హేమంత్,తాసిల్దార్ హుస్సేన్,ఎంపీడీవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




నేటి శుభోదయ ప్రతి క్షణం - ప్రజల కోసం తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

### వెన్నయతో కాకతీయ వంశోద్భవం (విశ్లేషణ)

కాకతీయ వంశ ఆదిపురుషుడు 'గుండన' అనీ, నందిగామ మండలం మాగల్లు సమీపంలోని కాకర్తి గ్రామం 'ఆ వంశ ఆద్యుడు' జన్మస్థలమంటూ ఈనెల 15న ప్రచురితమైన వార్తాకథనానికి స్పందన ఇది. బయ్యారం చెరువు శాసనం, జనగామ జిల్లా పాలకుర్తి దగ్గరలో గల గూడూరు శాసనం సాక్షిగా... కాకతీయ వంశ మూలపురుషుడు గుండన కాదు 'వెన్నయ'. ఇది నేను చెబుతున్నది కాదు. కాకతీయుల చరిత్రను పరిశోధించేందుకు జీవితకాలం కృషి చేసిన పి.వి పరబ్రహ్మ శాస్త్రి లోకానికి చాటిన విషయాల్లో ఇదొకటి. కాకతీయ వంశవృక్షంలో, క్షత్రియులు తరచుగా పేర్కొనే చారిత్రక పురుషుడు దుర్జయుడు కనిపిస్తాడు. ఆ తర్వాత కాకతీయ వంశస్థాపకుడిగా 'వెన్నయ' కనిపిస్తాడు. ఆ క్రమాన్ని తన 'కాకతీయులు' గ్రంథంలో పరబ్రహ్మ శాస్త్రి ఇలా వివరించారు. 1. కాకతీ వెన్నయ (750-768). 2. మొదటి గుండన (768-824). 3. రెండవ గుండన (824-870). 4. మూడవ గుండన (870-895). 5. ఎర్రయ నాయకుడు (895-940). 6. నాల్గవ గుండన (కాకర్త్య గుండన) (950-995)... ఇలా కాకతీయ వంశకర్త వెన్నయ నాయకుడి నుంచి 14వ తరం వాడైన గణపతిదేవుని వరకు వరుసగా బయ్యారం శాసనం పేర్కొంటున్నది. ఈ సమగ్ర శాసనాన్ని గణపతిదేవ చక్రవర్తి సోదరి అయిన మైలాంబ బయ్యారం చెరువు తవ్వించి, తన స్వహస్తాలతో అక్కడ ప్రతిష్ఠించింది. కాకతీయ వంశ చరిత్రకు సంబంధించి ఇదొక ఆయువుపట్టు లాంటి శాసనం. కాకతీయులకు సంబంధించిన అనేకానేక శాసనాల్లో ఇంత సమగ్ర శాసనం మరొకటి లేదు! కాకతీయ వంశ మూలపురుషుడైన వెన్నయ నాయకుడు, రాష్ట్రకూట చక్రవర్తి అయిన దంతి దుర్గుని రాజ్య నిర్మాణానికి సహకరించాడు. వెన్నయనే కాకతీయ వంశ స్థాపకుడని ఆ శాసనం ఇలా పేర్కొన్నది- "తదన్వయే వెన్న నృపో భభూవ ఖ్యాతస్సదా సన్నతవైరి భూపయా కాకతిష్ఠ పృథివీం శశాస తేనాస్య వంశ్యా అపి కాకతీశా." అదేవిధంగా చాళుక్య గాంగ కుమార సోమేశ్వరుడు 1124 లో వేయించిన గూడూరు శాసనంలో కూడా "వెన్నడను సంభవుడైయ్యనది ప్రసిద్ధుడై వినుతి విరోధి మాండలిక వెన్నడు వెన్నుడై వోలె" అంటూ ఆ శాసనంలో వెన్నయ ప్రస్తుతి కనిపిస్తుంది. ఈ వెన్నయ కక్కిరాలపల్లి, కట్ర్యాల, పంతిని గ్రామాల మధ్యలో ఒకప్పుడు ఉండిన కాకతీపురానికి అధిపతి! రాష్ట్రకూటుల సామంతునిగా ఈ కాకతీ పురాధిపతిగా ఉన్న ఈ ప్రాంతం ప్రస్తుతం ఉన్న ఓరుగల్లు కోటకు కూతవేటు దూరంలోనే ఉంది! కాకర్త్య గుండనగా పేర్కొంటున్న అతనికి ముందు... వెన్నయ తర్వాత మరో ముగ్గురు గుండనలు ఉన్నారు. ఈ కాకర్త్య గుండనను పిండి గుండన అని కూడా అంటారు అంతేకాదు, ఓరుగల్లు స్థానిక చరిత్రకారులు ఆయనను 'పెండ్లి గుండన' అని కూడా అంటారు. అదెలాగంటే ఈ గుండన కాకతీ ఎర్రయ్య రాజుకు అల్లుడిగా రావడం వల్ల పెండ్లి గుండనగా పిలవబడ్డాడు. ఇక కాకతీపురం విషయానికొస్తే అది ఎక్కడో దూరంగా లేదు. ఓరుగల్లు కోటకు దగ్గరలోనే ఇందాక చెప్పుకున్నట్టు కక్కిరాలపల్లి, కత్రియాల, పంతిని గ్రామాల మధ్య ఉంది. అది ఎలాగంటే కాకతీయులకు సంబంధించిన శాసనాలు 88 దాకా ఈ చుట్టుపక్కలే దొరికాయి. ఈ శాసనాలు దొరికిన ప్రదేశాల్ని కలుపుతూ ఒక వృత్తంలాగా గీసుకుంటూ పోతే వృత్త కేంద్రంలో పురాతన కాకతీపుర శిథిలాలు ఉన్న ప్రదేశం మనకు కనిపిస్తుంది!! ఈ ప్రదేశంలోనే ఎనిమిదవ శతాబ్దంలో కాకతీయ వంశ స్థాపకుడు అయిన వెన్నయ ఈ ప్రాంతంలో కాకతీపురాన్ని నిర్మించి పరిపాలన సాగించాడు. కాకర్త్య గుండనగా చెప్పబడుతున్న ఈ నాలుగవ గుండన తర్వాత వచ్చిన కాకతీయ పాలకుడైన బేతరాజు శాసనాలు 1051 నాటివి, పూర్వ కరీంనగర్ జిల్లాలో భాగమైన శనిగరంలో లభించాయి. 1053 నాటి కాకతీయ మొదటి ప్రోలరాజు శాసనం, కాకతీయ దుర్గరాజు వేయించిన కాజీపేట శాసనం అనుసరించి హనుమకొండను మొదటి ప్రోలరాజు శాసనబద్ధంగా పొందటాన్ని బట్టి చూస్తే కాకతీయుల పూర్వ నివాస స్థానం కాకతీపురం ఎక్కడో మైళ్ళ దూరంలో ఉన్నదని చెప్పచూడడం హాస్యాస్పదం! మొదటి తరం, రెండవ తరం కాకతీయులు ఎవరిని తీసుకున్నా ఆనాటి పాలకులు వేయించిన శాసనాలన్నీ మనకు తెలంగాణలోనే ఎక్కువ శాతం కనిపిస్తాయి. ఆంధ్ర ప్రాంతంలో తక్కువ! రుద్రమదేవి గుడిమెట్ల కృష్ణా నది తీరంలో నిద్ర చేయడానికి గల కారణం ఆమె తండ్రి అయిన గణపతిదేవ చక్రవర్తి రాజ్య విస్తరణలో భాగంగా నిడదవోలు పాలకుడైన చాళుక్య వీరభద్రుడికి రుద్రమదేవినిచ్చి పెళ్లి చేశాడు. దురదృష్టవశాత్తు చాళుక్య వీరభద్రుడి అకాల మరణం వల్ల ఆమె, ఆ ప్రాంతంలో నిద్ర చేయాల్సి వచ్చింది. కోస్తాంధ్ర ప్రాంతంతో పాటు తమిళనాడులోని కంచి వరకు కాకతీయ సామ్రాజ్యమే కనుక అన్నిచోట్ల అక్కడక్కడ వాళ్ళ శాసనాలు నేటికీ కనిపిస్తుంటాయి! అంత మాత్రాన ప్రతి చోట కాకతీపుర అవశేషాలు వెలికితీయడం కోసం ప్రయత్నాలు చేయాలనుకోవడం వృధా ప్రయాస!!

# వీసాపై స్వరం మార్చిన ట్రంప్ అంకుల్.. వైట్ హౌజ్ నుంచి మరో కీలక ప్రకటన




వాషింగ్టన్, సెప్టెంబర్ 21: అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే వారికి జారీ చేసే H1-B వీసా దరఖాస్తు ఫీజు పెంపుపై ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ప్రకంపనలు పుట్టిస్తుంది. ట్రంప్ నిర్ణయం ఎందరో ఉద్యోగార్థులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. దీంతో పలు దేశాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈక్రమంలో తాజా 1-B వీసాపై వైట్ హౌస్ క్లారిటీ ఇచ్చింది. ప్రస్తుత వీసాలకు, రెన్యువల్స్ కి తాజా ఫీజు పెంపు నిబంధన వర్తించదని వెల్లడించింది. కొత్తగా వచ్చే ఏడాది నుంచి జారీ చేయనున్న వీసాలకు మాత్రమే లక్ష డాలర్ల ఫీజు వర్తిస్తుందని వైట్‌హౌస్ స్పష్టం చేసింది. 2025 లాటరీ వీసాలకు సైతం పాత ఫీజులే వర్తిస్తాయని వెల్లడించింది. అయితే కొత్తగా హెచ్1 బి వీసాకు దరఖాస్తు చేసుకునే వారు లక్ష డాలర్ల ఫీజు జీవిత కాలానికి ఒకసారి మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని స్పష్టీకరించింది. ఇప్పటికే H1-B వీసాలు కలిగి ఉన్నవారు, ప్రస్తుతం %ఖా% వెలుపల ఉన్నవారు తిరిగి ప్రవేశించడానికి ఫీజు వసూలు చేయమని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ ఎక్స్‌లో చేసిన ట్వీట్‌లో స్పష్టం చేశారు. ఇది వార్షిక రుసుము కాదు. ఇది పిటిషన్‌కు మాత్రమే వర్తించే ఒకేసారి చెల్లించాల్సిన రుసుము. H1-B వీసా హోల్డర్లు ఎప్పటి మాదిరిగానే దేశం విడిచి వెళ్లి తిరిగి ప్రవేశించవచ్చు. వీరికి నిన్నటి ప్రకటన ఏవిధంగానూ ప్రభావితం చేయదు.. ఇది కొత్త వీసాలకు మాత్రమే వర్తిస్తుంది. ప్రస్తుత వీసాదారులకు, రెన్యువల్‌కు వర్తించదు. ఇది కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి మాత్రమే వర్తిస్తుంది' అని ఆమె తెలిపారు. ఇక H1-B దరఖాస్తులపై భారీగా పెంచిన ధరలు ఆదివారం (సెప్టెంబర్ 21) తెల్లవారుజామున 12:1 గంటల, ఆ తర్వాత నుంచి దాఖలు చేసే కొత్త దరఖాస్తులకు మాత్రమే వర్తిస్తుంది. ఇప్పటికే వీసా కలిగి ఉన్నవారికి ఇది వర్తించదు. అయితే శనివారం ట్రంప్ చేసిన ప్రకటనపై క్లారిటీలేకపోవడం వల్ల అనేకమందికి ఆందోళన కలిగించింది. ప్రస్తుతం విదేశాల్లో ఉన్న H1-B కార్మికులు గడువుకు ముందే తిరిగి రాకపోతే చిక్కుకుపోయే ప్రమాదం ఉందని ఇమ్మిగ్రేషన్ న్యాయవాదులు, టెక్ కంపెనీలు హెచ్చరించాయి. తిరిగి ప్రవేశించడానికి కూడా లక్ష డాలర్ల రుసుము చెల్లించాలేమోనని చాలామంది భయపడ్డారు. అయితే, అది నిజం కాదని తాజాగా వైట్ హౌజ్ ఇచ్చిన ప్రకటనలో తేలిపోయింది. దీంతో ప్రస్తుతం వీసా కలిగిన వారు ఊపిరిపిల్చుకున్నారు. కొత్త ఫీజు నిర్మాణం మొదట కొత్త దరఖాస్తుదారులకు రాబోయే H1-B లాటరీ సైకిల్‌కు వర్తిస్తుంది. ప్రస్తుత వీసా హోల్డర్లకు లేదా పునరుద్ధరణలకు కాదని ఓ అధికారి తెలిపారు. మరోవైపు తక్షణం యూఎస్‌కు వచ్చేయాలంటూ అక్కడి టెక్ కంపెనీలు తమ ఉద్యోగులకు ఈ మెయిళ్లు పంపుతున్న నేపథ్యంలో చెలరేగిన ఈ గందరగోళంపై వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ ఈ మేరకు క్లారిటీ ఇచ్చారు.

# 15 వేల కోట్ల ప్రభుత్వ భూమిని కాపాడుతున్న హైడ్రా, ఐటీ కారిడార్‌కు 10 కి.మీ దూరంలో కబ్జాలు



హైదరాబాద్: ఐటీ కారిడార్కు 10 కిలోమీటర్ల దూరంలో ఉండే గాజులరామారం ప్రాంతంలో ప్రభుత్వ భూములు భారీ స్థాయిలో ఆక్రమణలకు గురయ్యాయని హైడ్రా (%న్ణ=ూ%) గుర్తించింది. మొత్తం 300 ఎకరాల ప్రభుత్వ భూములు ఉండగా.. అందులో 100 ఎకరాలకుపైగా ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లు హైడ్రా అధికారులు తెలిపారు. ఆ ఆక్రమించిన భూమిలో కొందరు 60 నుంచి 70 గజాలు, 80 గజాల పరిమాణంలో ఇళ్లు నిర్మించి, రూ.10 లక్షలకు విక్రయిస్తున్నట్టు హైడ్రా అధికారులు గుర్తించారు. ఆదివారం ఉదయం నుంచి అక్రమ నిర్మాల తొలగింపు పనులు చేపట్టిన హైడ్రా అధికారులు నివాసాల జోలికి వెళ్లకుండా ఆక్రమణల తొలగిస్తున్నట్లు చెప్పారు.

కబ్జాలు, ఆక్రమణలపై తొక్కుకుంటూ పోతున్న హైడ్రా

గాజుల రామారంలో అక్రమ నిర్మాణాలపై వచ్చిన ఫిర్యాదు మేరకు హైడ్రా రంగంలోకి దిగింది. సర్వే నంబర్ 307లో అక్రమంగా నిర్మించిన ఇళ్లను కూల్చివేసింది. ఆక్రమణదారుల చేతుల్లో దాదాపు రూ.4,500 నుంచి 5000 కోట్ల విలువైన ప్రభుత్వ భూములు ఉన్నట్లు హైడ్రా అధికారులు గుర్తించారు. రంగంలోకి దిగిన హైడ్రా సిబ్బంది, జీహెచ్ఎంసీ అధికారులు, పోలీసుల సహకారంతో గాజులరామారంలో అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తోంది. హైడ్రా అధికారుల చర్యలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. తాము లక్షల్లో డబ్బులు చెల్లించి ఇంటిని కొనుక్కున్నామని, అమ్మినవారిపై చర్యలు తీసుకోవడానికి బదులుగా తమ నివాసాలను కూల్చడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. హైడ్రా చర్యలను నిరసిస్తూ చిన్న పిల్లలతో కలిసి జేసీబీ వాహనాలకు అడ్డుగా నిలబడి వారిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు.

ఐటీ కారిడార్కు కేవలం 10 కిలోమీటర్ల దూరంలో

ప్రస్తుతం గాజులరామారంలో మొత్తం 300 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉండగా, ఇందులో 100 ఎకరాలు ఇప్పటికే ఆక్రమణకు గురైనట్లు హైడ్రా స్పష్టం చేసింది. వంద ఎకరాల్లో అక్రమ కట్టడాల కూల్చివేత అనంతరం మిగిలిన 200 ఎకరాల భూమిని సైతం కాపాడేందుకు హైడ్రా రూ.15 వేల కోట్ల విలువ గల 300 ఎకరాల భూమికి కంచె వేయాలని యోచిస్తోంది. గాజులరామారం, ఐటీ కారిడార్కు కేవలం 10 కిలోమీటర్ల దూరంలో ఉంది. గతంలో స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్, %ు+×ూజ%, హెచ్ఎండీయే, హౌసింగ్ బోర్డు వంటి సంస్థలకు గత ప్రభుత్వాలు భూములు కేటాయించినా, వాటిని అభివృద్ధి చేయకపోవడంతో కొందరు కబ్జాదారులు గ్రూపులుగా ఏర్పడి ఆ భూములను ఆక్రమించారు. కొందరు నేరుగా ప్లాట్లు విక్రయించగా, కొందరు చిన్న ఇండ్లు కట్టి బడ్జెట్ ధరలలో అమ్మేస్తున్నారు.

కేవలం 4 ఏళ్లలోనే 100 ఎకరాల భూమి కబ్జా

కేవలం 3, 4 ఏళ్లలోనే 103 ఎకరాల భూమిని ఆక్రమించారని హైడ్రా అధికారులు పేర్కొన్నారు. ఈ ప్రాంతాల్లో ఎకరా మార్కెట్ విలువ రూ.40 నుండి రూ.50 కోట్లు ఉంది. దాంతో ఆక్రమణలో ఉన్న భూముల విలువ రూ.4,500 నుంచి 5000 కోట్ల మధ్య ఉంటుందని తెలిపారు. కుత్బుల్లాపూర్, గాజులరామారం, చింతల్ పరిసరాల్లో ఉండే వారిని తక్కువ ధర అని ఆకర్షించి సింగిల్ బెడ్రూమ్ ఇళ్లు నిర్మించి అమ్ముతున్నారు. తమకు రెవెన్యూ, విద్యుత్ శాఖలకు చెందిన అధికారుల నుంచి పర్మిషన్ వచ్చిందని, బిల్లులు ఉన్నాయని బాధితులు చెబుతున్నారు.తక్కువ ధరలకే ఇంటిని సొంతం చేసుకోవాలని కొంతమంది అప్పులు చేసి మరీ ఇళ్లు కొనుగోలు చేస్తున్నారు. కబ్జా భూములపై ఫోకస్ చేసిన హైడ్రా అధికారులకు ప్రజల నుంచి ఫిర్యాదులు రావడంతో గాజులరామారంలో ప్రభుత్వ భూమి కబ్జా, అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టారు. అయితే వీటిని విక్రయించిన కబ్జాదారులతో పాటు పర్మిషన్లు ఇచ్చిన అధికారులు, సిబ్బందిపై ముందుగా చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని ఆ ప్రాంత వాసులు హైడ్రా అధికారులను, ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# మరోసారి బయటపడ్డ పాక్ వక్రబుద్ధి.. నిజాన్ని ఒప్పుకున్నారు..!!



భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్పై పాకిస్తాన్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని మరోసారి బయటపడింది. భారత్ తమ పౌరులపై దాడి చేసిందని పాక్ ప్రకటించిన వాదనలకు వ్యతిరేకంగా, పాకిస్థాన్‌లోని ప్రధాన ఉగ్రవాద సంస్థల కమాండర్లు స్వయంగా కీలక విషయాలు అంగీకరించారు.ఈ విషయాలను ధృవీకరించే పలు వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియా, వార్తా మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.

**దాడి జరిగింది నిజమే..**

లష్కరే-తయ్యిబా టాప్ కమాండర్ ఖాసిం, పంజాబ్ ప్రావిన్స్‌లోని మురిద్కే మార్కజ్ తయ్యిబా ప్రధాన కార్యాలయం ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైందని స్పష్టంగా ఒప్పుకున్నాడు. శిథిలాల మధ్య నిలబడి చేసిన వీడియోలో ఖాసిం.. ఇది భారత్ దాడిలో ధ్వంసమైన మర్కజ్ తయ్యిబా. దేవుడి దయతో దీన్ని మునుపటి కంటే భారీగా పునర్నిర్మిస్తాం" అని చెప్పాడు. ఈ భవనంలో గతంలో వందలాది ముజాహిద్దీన్‌లు (ఉగ్రవాదులు) శిక్షణ పొందారని ఆయన అంగీకరించాడు.

**ఉగ్ర శిక్షణకు పిలుపునిచ్చిన ఖాసిం..**

మరో వీడియోలో ఖాసిం, పాకిస్థానీ యువతను 'దౌరా-ఎ-సుఫ్ఫా' అనే ఉగ్ర శిక్షణ కార్యక్రమంలో చేరమని పిలుపునిచ్చాడు.

ఇందులో మతపరమైన బోధనలతో పాటు జిహాదీ సిద్ధాంతం, శారీరక పోరాట శిక్షణ ఇస్తారని వెల్లడించాడు. 2000లో స్థాపించబడిన ఈ మురిద్కే శిబిరం %ామ%కి ముఖ్య శిక్షణ కేంద్రంగా పని చేసింది.

**లష్కరే డిప్యూటీ చీఫ్ అంగీకారం..**

లష్కరే-తయ్యిబా డిప్యూటీ చీఫ్ సైఫుల్లా కసూరీ, మరో వీడియోలో పాక్ ప్రభుత్వం, సైన్యం తమకు ధ్వంసమైన శిబిరాలను పునర్నిర్మించడానికి నిధులు అందజేశాయి అని స్పష్టంగా తెలిపాడు. భారత్ ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసం చేసిన తొమ్మిది ఉగ్ర శిబిరాల్లో మురిద్కే క్యాంప్ కూడా ఒకటేనని అతను అంగీకరించాడు.జైషే-మొహమ్మద్ కమాండర్ ఇలియాస్ కశ్మీరీ కూడా మరో ప్రసంగంలో కీలక విషయాలు వెల్లడించాడు. బాహవల్‌పూర్‌లోని మార్కజ్ సుభాన్ అల్లా ప్రధాన కార్యాలయం ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైందని, ఈ దాడిలో %జీవవీ% చీఫ్ మసూద్ అజర్ కుటుంబ సభ్యులు మరణించారని ఆయన అంగీకరించాడు. ఈ శిబిరం 2019లో జరిగిన పుల్వామా దాడితో సహా అనేక ఉగ్ర కుట్రలకు లింక్ అయిందని అంతర్జాతీయ నిఘా వర్గాలు ఇప్పటికే గుర్తించాయి.

**ఆపరేషన్ సిందూర్..**

పహల్గాంలో 2025 ఏప్రిల్ 22న ఉగ్రవాదులు 26 మంది అమాయకులను హత్య చేయడంపై ప్రతీకారంగా భారత్ మే 7న ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ ఆపరేషన్‌లో పాక్ మరియు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్ర శిబిరాలను టార్గెట్ చేశారు. వీటిలో మురిద్కే, బాహవల్‌పూర్ ప్రధాన శిబిరాలు ఉన్నాయి.

నేటి శుభోదయ

సోమవారం - 11 -మే - 2026

# జెట్ స్పీడ్‌తో చిరు -అనిల్ రావిపూడి మూవీ..



## 'మన శంకరవరప్రసాద్ గారు'..

అగ్ర కథానాయకుడు చిరంజీవి కీలక పాత్రలో అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. చ%వీవస్తు 157, చజస్త్రఅతీబాూఅఅశ్రీ% (చిరు అనిల్) వర్కింగ్ టైటిల్స్‌తో ఇది ప్రచారంలో ఉంది. ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ముచ్చటగా మూడో షెడ్యూల్ పూర్తి చేసుకున్నట్లు అనిల్ రావిపూడి తెలిపారు. "మన శంకరవరప్రసాద్ గారు' ముచ్చటగా మూడో షెడ్యూల్‌ని కేరళలో పూర్తి చేసుకుని వచ్చారు" అని ఎక్స్ వేదికగా ఓ వీడియోను పంచుకున్నారు. ప్రత్యేకంగా 'మన శంకర వరప్రసాద్' పేరుకు కోట్స్ పెట్టడంతో మూవీ టైటిల్ ఇదేనా?అంటూ చిరు అభిమానులు ఆయన్ను అడుగుతున్నారు.

### పరీక్ష పెడుతున్న అనిల్ రావిపూడి..

మరో నెల రోజుల్లో చిరంజీవి పుట్టినరోజు ఉంది. అప్పటికి టైటిల్‌తో పాటు, చిన్నపాటి గ్లింప్స్ ఇచ్చే అవకాశమూ ఉంది. ఈ క్రమంలో మెగా 157కి ఏ టైటిల్ అయితే బాగుంటుందో అనిల్ రావిపూడి తెలుసుకునే పనిలో ఉన్నట్లు అర్థమవుతోంది. అందుకు తగినట్లుగానే ఒక్కోసారి ఒక్కో విషయాన్ని హైలైట్ చేస్తూ వస్తున్నారు. కొన్నాళ్ల కిందట ఈ సినిమా అప్‌డేట్‌ను పంచుకుంటూ '2026 సంక్రాంతికి రఫ్ఫాడించేద్దాం' అంటూ పేర్కొన్నారు. అప్పుడు 'రఫ్ఫాడిస్తా' అనే టైటిల్ హైలైట్ చేశారు. బహుశా మూవీ ఆ టైటిల్ పెడతారేమోనని అందరూ భావించారు. పైగా అది 'గ్యాంగ్‌లీడర్'లో చిరు ఊతపదం కావడంతో ఎక్కువమంది చేరువయ్యే అవకాశం ఉంటుందనుకున్నారు. అయితే, ఈ మూవీ కథా నేపథ్యాన్ని బట్టి క్లాసీ టైటిల్ అయితే బాగుంటుందని చిత్ర బృందం అనుకుంటున్నట్లు ఇటీవల టాక్ వినిపించింది. ఇందులో భాగంగానే ఇప్పుడు 'మన శంకర వరప్రసాద్ గారు' అంటూ కోట్ చేశారు. ఇందులో చిరు డ్రిల్ మాస్టర్‌గా కనిపించనున్నట్లు టాలీవుడ్ టాక్. 'సంక్రాంతికి వస్తున్నాం' అంటూ క్లాసీ టైటిల్‌తో ఈ ఏడాది హిట్ అందుకున్న అనిల్ రావిపూడి 'మెగా 157'కు చిరు అసలు పేరైన 'శివ శంకర వరప్రసాద్'ను పెట్టినా ఆశ్చర్యపోనవసరం లేదు. ఇక సినిమా అప్‌డేట్ విషయానికొస్తే, ఇటీవలే మూడో షెడ్యూల్ కేరళలో జరిగింది. చిరంజీవి, నయనతారలపై కొన్ని సన్నివేశాలను చిత్రీకరించారు.




# దక్షిణాది సినీ అవార్డుల పండుగ.. నామినేషన్స్‌లో పుష్పరాజ్‌దే హవా!



దక్షిణాది సినీ అవార్డుల పండుగ సైమా(సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్) ఈ ఏడాది సెప్టెంబర్‌లో జరగనుంది. ఇప్పటికే వేదికతో పాటు తేదీలను నిర్వాహకులు ప్రకటించారు. తాజాగా ఈ అవార్డులకు ఎంపికైన నామినేషన్స్ జాబితాను వెల్లడించారు. బాక్సాఫీస్ వద్ద సూపర్‌హిట్‌గా నిలిచిన దక్షిణాది సినిమాలు ఈ అవార్డుల కోసం పోటీపడుతున్నాయి. తెలుగుతో పాటు తమిళ, మలయాళం, కన్నడ భాషల్లో ఎంపికైన చిత్రాల జాబితాను తాజాగా సైమా అవార్డుల కమిటీ ప్రకటించింది. తెలుగు సినిమాల విషయానికొస్తే అత్యధికంగా పుష్ప-2 చిత్రం నామినేషన్స్ దక్కించుకుంది. ఏకంగా 11 విభాగాల్లో ఎంపికైంది. ఆ తర్వాత ప్రభాస్ హీరోగా నటించిన కల్కి మూవీ పది నామినేషన్స్‌తో రెండో ప్లేస్‌లో నిలిచింది. అంతేకాకుండా తేజ సజ్జా-ప్రశాంత్ వర్మ చిత్రం హను మాన్ కూడా 10 విభాగాల్లో నామినేషన్స్ సొంతం చేసుకుంది. కాగా... గతేడాదిలో రిలీజైన ఈ సినిమాలు బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలిచాయి. ఇక కోలీవుడ్ విషయానికొస్తే శివ కార్తికేయన్- సాయిపల్లవి జంటగా వచ్చిన అమరన్ 13 నామినేషన్స్ దక్కించుకుంది. లబ్బర్ పందు 8, వాజై 7 విభాగాల్లో నిలిచాయి. ఇక శాండల్‌వుడ్‌లో భీమా, కృష్ణ ప్రణయ సఖి చిత్రాలు తొమ్మిది విభాగాల్లో నామినేషన్స్ సాధించాయి. ఇబ్బని తబ్బిడ ఇలియాలి - 7 విభాగాల్లో నామినేషన్స్ దక్కించుకుంది. అలాగే మలయాళం పృథ్వీరాజ్ సుకుమారన్ హీరోగా వచ్చిన ది గోట్ లైఫ్(ఆడుజీవితం) అత్యధికంగా 10 విభాగాలకు ఎంపికైంది. ఆ తర్వాత ఏఆర్ఎమ్ 9, ఆవేశం 8 నామినేషన్స్ దక్కించుకున్నాయి. ఈ 13వ సైమా అవార్డుల వేడుక దుబాయ్ వేదికగా సెప్టెంబర్ 5,6 తేదీల్లో జరగనుంది.

# అందాల ఇస్మార్ట్ బటర్‌ఫ్లై






ఇస్మార్ట్ శంకర్ సినిమాతో సక్సెస్‌ను తన ఖాతాలో వేసుకున్న ముద్దుగుమ్మ నభా నటేష్ ఈ మధ్య కాలంలో కాస్త స్లో అయింది. గత ఏడాది 'డార్లింగ్' అనే వెబ్ మూవీతో వచ్చింది. ఆ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేక పోయింది. ప్రస్తుతానికి ఈమె పెద్దగా సినిమాలు ఏమీ చేయడం లేదు. ఒకటి రెండు సినిమాలు చర్చల దశలో ఉన్నాయని తెలుస్తోంది. ఆ సినిమాలు ఎప్పటికి కన్ఫర్మ్ అయ్యేది క్లారిటీ లేదు. వచ్చే ఏడాదిలో ఈ అమ్మడు తన సినిమాలతో వస్తానంటూ ఆ మధ్య ఒక ఇంటర్వ్యూలో ధీమాగా చెప్పుకొచ్చింది. నభా నటేష్ సినిమా ఆఫర్ల సంగతి పక్కన పెడితే రెగ్యులర్‌గా సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. ఇంత అందమైన నభా నటేష్‌కి ఆఫర్లు రావడం లేదు పాపం అంటూ నెటిజన్స్ ఎప్పుడూ ఆవేదన వ్యక్తం చేస్తూ ఉంటారు. తాజాగా మరోసారి తన ఫాలోవర్స్‌తో పాటు అంతా కూడా అబ్బ నభా అంటూ చూపు తిప్పుకోనివ్వకుండా చూసే విధంగా అందమైన ఫోటో షూట్‌ను షేర్ చేసింది. బ్లూ నెట్టెడ్ డ్రెస్‌లో కనిపించిన ఈ అమ్మడు కవ్విస్తోంది. క్లీ వేజ్ షో తో మతి పోగొడుతున్న ఈ అమ్మడు మళ్లీ మళ్లీ తిరిగి చూసే విధంగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. సాదారణంగానే నభా నటేష్ అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతూ ఉంటాయి. అయితే ఈసారి అంతకు మించి అన్నట్లుగా అందంగా నభా కనిపిస్తుంది అంటూ అభిమానులతో పాటు అంతా కామెంట్స్ చేస్తున్నారు. సింపుల్ మేకోవర్‌తో, సింపుల్ ఔట్ ఫిట్‌లో నభా నటేష్ ఆకట్టుకుంది. సింప్లీ సూపర్ అనే విధంగా ఉన్న నభా నటేష్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కరోనా ముందు వరకు ఈ అమ్మడు వరుస సినిమా ఆఫర్లు దక్కించుకుంది. ఇస్మార్ట్ శంకర్ సినిమా తర్వాత ఇండస్ట్రీలో ఈ అమ్మడు బిజీ అవుతుందని అంతా భావించారు. కానీ అదృష్టం కలిసి రాకపోవడంతో ఈ అమ్మడికి కరోనా కారణంగా ఆఫర్లు దక్కలేదు. ఏడాది పాటు పెద్దగా సినిమాలు చేయక పోవడం వల్ల ఆఫర్లు తగ్గాయి. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో అందమైన ఫోటోలు షేర్ చేయడం ద్వారా మళ్లీ సినిమా ఇండస్ట్రీలో బిజీ కావాలని ప్రయత్నాలు చేస్తుంది. అది ఎంతవరకు సాధ్యం అనేది చూడాలి. కర్ణాటకలోని ఉడిపిలో ఇంజనీరింగ్ పూర్తి చేసిన ఈ అమ్మడు జాతీయ అవార్డ్ గ్రహీత ప్రకాష్ బెలవాడి ఆధ్వర్యంలో నాటకాల్లో నటించింది. అంతే కాకుండా మోడలింగ్ తోనూ ఇండస్ట్రీలో గుర్తింపు దక్కించుకుంది. కాలేజ్ రోజుల్లోనే భరతనాట్యం శిక్షణ పొందడం వల్ల ఈ అమ్మడికి డాన్స్‌లో మంచి ప్రావిణ్యం దక్కింది. ఇండస్ట్రీలో ఎంతో మంది హీరోయిన్స్‌తో పోల్చితే నభా నటేష్ అద్భుతమైన డాన్సర్‌గా గుర్తింపు దక్కించుకుంది. ప్రస్తుతం ఈ అమ్మడు కొత్త సినిమాల కోసం వెయిట్ చేస్తుంది. ఒకటి రెండు సినిమాలకు సంబంధించిన చర్చలు జరుగుతున్నాయి. త్వరలోనే ఒక సినిమా అయినా కమిట్ అయ్యే అవకాశాలు ఉన్నాయి.

# పెళ్లైన తర్వాత ఖాళీ అయిన భామలు !



పెళ్లికాని భామలకంటే పెళ్లైన భామలే ఈ మధ్య కాలంలో ఎక్కువగా బిజీగా ఉంటున్నారని తేలింది. డబుల్ పారితోషికం చెల్లించి మరీ ఆయాభామల్ని ఎంపిక చేసినట్లు వెలుగులోకి వచ్చింది. అలియాభట్, దీపికా పదుకొణే, కరీనా కపూర్ లాంటి భామల పేర్లు ప్రముఖంగా తెరపైకి వచ్చాయి. అయితే కియారా అద్వాణీ, కీర్తి సురేస్, అదితి రావు హైదరీ లాంటి పెళ్లైన భామలకు మాత్రం సెకెండ్ ఇన్నింగ్స్ లో అంతగా బిజీగా కనిపించలేదు అన్న అంశం చర్చకొస్తుంది. ప్రస్తుతం ఈ భామలు చేస్తోన్న సినిమాలన్నీ పెళ్లికి ముందు కమిట్ అయిన చిత్రాలు తప్ప పెళ్లికి ముందు ఒప్పందం చేసుకున్న చిత్రాలు కాదని వినిపిస్తుంది. కియారా అద్వాణీ 'వార్-2', 'టాక్సిక్' లో నటిస్తోంది. ఈ రెండు కూడా పెళ్లి కుదిరిన తర్వాత సెట్ అయిన ప్రాజెక్ట్ లు తప్ప అమ్మడి చేతిలో కొత్త సినిమాలేవి కని పించలేదు. ఈ రెండు ఆన్ సెట్స్ లో ఉన్నాయి. ఇవి రిలీజ్ అయి హిట్ అయితే గానీ కియారా మళ్లీ బిజీ అయ్యేలా కనిపించలేదు. అలాగే కీర్తి సురేష్ గత ఏడాది డిసెంబర్ లోనే వివాహం చేసుకుంది. ప్రస్తుతం నటిస్తోన్న 'రివాల్వర్ రీటా', 'కన్నెవెడి' చిత్రాలు వివాహానికి ముందే కమిట్ అయిన చిత్రాలు. 'ఉప్పుకప్పు రంబు' అనే మరో సినిమా చేసింది. కానీ అది ఓటీటీలో రిలీజ్ అవుతుంది. ఇది కూడా పెళ్లికి ముందే కమిట్ అయిన చిత్రం. ఇక అదితి రావు హైదరీ సంగతి అయితే చెప్పాల్సిన పనిలేదు. సిద్దార్ధ్ ని వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. వివాహానికి ముందు బాలీవుడ్ సహా ఇతర భాషా చిత్రాలతో కాస్త బిజీగా కనిపించేది. కానీ పెళ్లైన తర్వాత పూర్తిగా ఖాళీ అయిపోయింది. 'పరివారక్ మనురంజన్', 'లయెన్స్' చిత్రాల్లో నటిస్తోంది. ఈ రెండు కూడా పెళ్లికి ముందు కమిట్ అయిన ప్రాజెక్ట్ లే. వివాహం తర్వాత కొత్తగా సైన్ చేసిన చిత్రాలంటూ ఏవీ లేవు. ఇలా ముగ్గురు భామల విషయంలో అవకాశాల పరంగా మ్యారేజ్ కలిసి రాలేదనే చర్చ జరుగుతోంది.



## రకుల్ సమ్మోహన రూపానికి ఫిదా

సౌత్ లో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలిగిన రకుల్ ప్రీత్ సింగ్, ఆ తర్వాత బాలీవుడ్ సినిమాల్లో నటించిన సంగతి తెలిసిందే. ముంబై చిత్రసీమలోను రకుల్ ఫ్యాషనిస్టా వైబ్స్ కి ఫిదా అవ్వని వారు లేరు. అక్కడ నటుడు, ప్రముఖ నిర్మాత జాకీ భగ్నానీ ఈ బ్యూటీతో నిండా ప్రేమలో మునిగిన సంగతి తెలిసిందే. రకుల్- భగ్నానీ జంట వివాహం అనంతర జీవనశైలి గురించి ఎక్కువగా చర్చ సాగుతోంది. ఈ జంట చాలా కోణాల్లో ఆదర్శ జంట. ప్రధాని నరేంద్ర మోదీ ఫిట్ ఇండియా ఉద్యమంలో గౌరవనీయ పురస్కారాన్ని కూడా అందుకున్నారు. యోగా దే ఉత్సవాల నుంచి భర్త జాకీ భగ్నానీతో రకుల్ యోగా ఫీట్స్ కి సంబంధించిన ఫోటోలు వీడియోలు వైరల్ అయ్యాయి. రకుల్ నిరంతర ఫోటోషూట్లు ఇప్పుడు ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి. తాజాగా హిందూస్తాన్ టైమ్స్ కోసం స్పెషల్ ఫోటోషూట్ లో పాల్గొంది రకుల్. ఇది ఫ్యాషనిస్టా రకుల్ లో కొత్త కోణాన్ని ఆవిష్కరించింది. రకుల్ ఫోటోషూట్లలో వన్ ఆఫ్ ది బెస్ట్ అని పొగిడేస్తే తప్పు లేదు. రకుల్ ముగ్ధ మనోహర రూపాన్ని ఫోటోగ్రాఫర్ క్యాప్చుర్ చేసిన తీరు ఎంతగానో ఆకట్టుకుంటోంది. రకుల్ పూసలతో రూపొందించిన డిజైనర్ టాప్ ధరించి అందంగా కనిపించింది. ఆ మెడలో అలంకరించిన డిజైనర్ ఆభరణం, చెవులకు డిజైనర్ లోలాకుల కాంబినేషన్ ఎంతగానో ఆకర్షిస్తోంది. అలాగే డిజైనర్ బ్రీడ్స్ బ్లౌజ్ కి తగ్గట్టే పొడవాటి లెహంగాను రకుల్ ధరించింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే రకుల్ చివరిగా భారతీయుడు 2 (ఇండియన్ 2)లో కనిపించింది. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్ అయిన సంగతి తెలిసిందే. తదుపరి భారతీయుడు 3లో నటించాల్సి ఉంది.. కానీ దీనికి సంబంధించిన అప్ డేట్ లేదు. అలాగే అజయ్ దేవగన్ సరసన దేదే ప్యార్ దే 2లోను రకుల్ నటిస్తోంది.

# డకాయిట్ షూటింగ్‌లో ప్రమాదం.. అడివి శేష్, మృణాల్ ఠాకూర్‌కు గాయాలు!




టాలీవుడ్ హీరో అడివి శేష్ ప్రస్తుతం డెకాయిట్ మూవీలో నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా జరుగుతున్న షూటింగ్‌లో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. హీరోతో పాటు హీరోయిన్ మృణాల్ ఠాకూర్‌కు కూడా గాయాలైనట్లు సమాచారం. అయినప్పటికీ ఈ రోజు షూట్‌ను యథాతథంగా కొనసాగించినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంలో అడివి శేష్‌కు కాలు బాగా వాపు రావడంతో ఆస్ప?త్రికి వెళ్లనున్నట్లు టాక్. కాగా.. ఇప్పటికే డకాయిట్ మూవీ నుంచి ఫైర్ గ్లింప్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. షానీల్ డియో తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ తెలుగు, హిందీ భాషల్లో ఈ చిత్రం నిర్మిస్తున్నారు. అడివి శేష్ నటించిన 'క్షణం', 'గూఢచారి'తో సహా పలు తెలుగు సినిమాలకు కెమెరామేన్‌గా చేసిన షానీల్ డియో ఈ మూవీతో డైరెక్టర్‌గా పరిచయం అవుతున్నారు. ఇద్దరు మాజీ ప్రేమికుల కథే 'డకాయిట్‌ను ప్రేక్షకులమ ముందుకు తీసుకొస్తున్నారు.

నేటి శుభోదయ

సోమవారం - 11 -మే - 2026

# 6జీ వ్యవస్థపై ఢిల్లీ డిక్లరేషన్

## సంతకాలు చేసిన భారత్ 6జీ అలయెన్స్, 9 గ్లోబల్ సంస్థలు

న్యూఢిల్లీ: 6జీ వ్యవస్థను సురక్షితంగా, స్వేచ్ఛగా, సమ్మిళితంగా ఉంచేందుకు ఉపయోగపడే సూత్రాలకు సంబంధించిన ఢిల్లీ డిక్లరేషన్‌పై భారత్ 6జీ అలయెన్స్‌తో పాటు తొమ్మిది అంతర్జాతీయ సంస్థలు సంతకాలు చేశాయి. నెక్స్ట్‌జీ అలయెన్స్, 6జీ బ్రెజిల్, జపాన్‌కి చెందిన ఎక్స్‌జీ మొబైల్ ప్రమోషన్ ఫోరం మొదలైనవి వీటిలో ఉన్నాయి. ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో భాగంగా నిర్వహించిన ఇంటర్నేషనల్ భారత్ 6జీ సింపోజియంలో దీన్ని ప్రకటించారు. డిజిటల్ అంతరాలను భర్తీ చేసే విధంగా, పట్టణ, గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లోనూ విశ్వసనీయమైన.. అఫోర్డబుల్ కవరేజీని అందించే విధంగా 6జీ ఉండాలని సంయుక్త ప్రకటనలో తెలిపాయి. స్వేచ్ఛాయుతమైన, పారదర్శకమైన, నిష్పాక్షికమైన వాతావరణంలో ప్రపంచ దేశాల, ప్రాంతాల, భాగస్వాముల సమాన ప్రాతినిధ్యంతో ప్రమాణాలను రూపొందించాల్సి ఉంటుందని వివరించాయి. పరిశోధనలు, అభివృద్ధి కార్యకలాపాలు, టెస్ట్‌బెడ్స్, పైలట్ ప్రాజెక్టుల విషయంలో కలిసి పనిచేయాలని పేర్కొన్నాయి. విశ్వసనీయమైన టెక్నాలజీలను, ఓపెన్ ప్రమాణాలను, సుస్థిర నెట్‌వర్క్‌లను సమిష్టిగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యతను ఈ డిక్లరేషన్ సూచిస్తోందని భారత్ 6జీ అలయెన్స్ డైరెక్టర్ జనరల్ ఆర్‌కే పాఠక్ తెలిపారు. 6జీ ట్రయల్స్ 2028లో ప్రారంభమవుతాయని, వాణిజ్యపరంగా వినియోగంలోకి తేవడానికి మరికొన్నాళ్లు పడుతుందనే అంచనాలు నెలకొన్నాయి.




### ఏఐతో కస్టమర్లకు మెరుగైన సర్వీసులు ..

టెలికం సేవలు 5జీ నుంచి 6జీకి మారుతున్న తరుణంలో సమస్యలేవైనా వస్తే టెలికం నెట్‌వర్క్ దానంతటదే పరిష్కరించుకునేలా, కస్టమర్లకు మరింత మెరుగైన సర్వీసులను అందించేలా కృత్రిమ మేథ (ఏఐ) ఉపయోగపడుతుందని ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో పాల్గొన్న సందర్భంగా కేంద్ర టెలికం శాఖ కార్యదర్శి నీరజ్ మిట్టల్ తెలిపారు. ఏఐని మంచికే ఉపయోగిస్తున్నప్పటికీ దుర్వినియోగమయ్యే రిస్కులు కూడా ఉన్నందున, ఈ టెక్నాలజీ వినియోగంపై అప్రమత్తత వహించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. 'ఏఐ ఆధారిత టూల్స్ ఏ విధంగా డీప్ ఫేక్స్, వాయిస్ క్లోనింగ్, ఆర్థిక మోసాలు చేసేందుకు దుర్వినియోగమవుతున్నాయో మనం చూస్తూనే ఉన్నాం. కాబట్టి మనం టెలికం నెట్‌వర్క్‌లో ఏఐ విషయంలో చాలా అప్రమత్తంగా కూడా ఉండాలి' అని మిట్టల్ వివరించారు. టెలికం శాఖ రూపొందించిన ఏఐ ఆధారిత ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్ టూల్‌ని ఉపయోగించి 48 లక్షల అనుమాస్పద లావాదేవీలను బ్లాక్ చేసినట్లు, రూ. 200 కోట్ల నష్టాన్ని నివారించినట్లు పేమెంట్ యాప్స్ అయిన ఫోన్‌పే, పేటీఎం ప్రకటించాయి.

# అన్ని ఆలోచించే ఆ నిర్ణయం తీసుకున్నాము.. సంతోషంగా ఉంది: గిల్




శుభ్‌మన్ గిల్.. టీమిండియా కెప్టెన్‌గా తొలి సిరీస్ విజయాన్ని అందుకున్నాడు. ఢిల్లీ వేదికగా జరిగిన రెండో టెస్టులో 7 వికెట్ల తేడాతో వెస్టిండీస్‌ను భారత్ చిత్తు చేసింది. దీంతో రెండు మ్యాచ్‌ల సిరీస్‌ను 2-0 తేడాతో గిల్ సారథ్యంలో టీమిండియా క్లీన్ స్వీప్ చేసింది. ఢిల్లీ టెస్టులో భారత్ ఆల్‌రౌండ్ షోతో అదరగొట్టింది. యశస్వి జైశ్వాల్(175), శుభ్‌మన్ గిల్(129), సాయిసుదర్శన్(87) బ్యాటింగ్‌లో సత్తాచాటగా.. కుల్దీప్ యాదవ్( 8 వికెట్లు), జడేజా(4 వికెట్లు), జస్ప్రీత్ బుమ్రా (4) బౌలింగ్‌లో మాయ చేశారు. ఇక విజయంపై మ్యాచ్ అనంతరం గిల్ స్పందించాడు. తన నాయకత్వ అనుభవం, జట్టు వ్యూహాలపై గిల్ మాట్లాడాడు. "భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడం నాకు దక్కిన అరుదైన గౌరవంగా భావిస్తున్నాను. కెప్టెన్‌గా తొలి సిరీస్ విజయాన్ని అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. ప్రతీ ఆటగాడితో కలిసి పనిచేయడం, జట్టును నడిపించడం వంటివి నేను నేర్చుకుంటున్నాను. పరిస్థితులకు తగ్గ నిర్ణయాలు తీసుకునేందుకు ప్రయత్నిస్తాను. కొన్ని సందర్భాల్లో ధైర్యమైన నిర్ణయాలు కూడా తీసుకోవాల్సి ఉంటుంది. మరి కొన్ని సార్లు ఎక్స్-ఫాక్టర్ ఆటగాళ్లను రంగం దించాల్సి వస్తుంది. ఏ ఆటగాడైతే పరుగులు లేదా వికెట్లు అందించగలడో వారిని ఎక్స్-ఫాక్టర్‌గా ఉపయోగించుకోవాలి" అని గిల్ చెప్పుకొచ్చాడు.

ఫాలో-ఆన్ నిర్ణయం గురించి మాట్లాడుతూ.. "విండీస్ తొలి ఇన్నింగ్స్ ముగిసిన తర్వాత మేము సుమారు 300 పరుగుల ఆధిక్యంలో ఉన్నాం. ఐదో రోజున వికెట్లు తీయడం కష్టం అవుతుందనే భావించి ఫాలో-ఆన్ ఆడించాము. మేము 500 పరుగులు చేసినా.. ఆఖరి రోజు ఆటలో వికెట్లు పడగొట్టడం కష్టమవుతుందని ఫాలో ఆన్‌ను అమలు చేశాము.

నితీష్ రెడ్డి గురించి మాట్లాడుతూ .. నితీష్‌కు ఈ మ్యాచ్‌లో బౌలింగ్ చేసే అవకాశం రాలేదు. విదేశాల్లో మాత్రమే కాదు, ఇక్కడ పిచ్‌లపై కూడా అతడిని అలవాటు చేయాలని చూస్తున్నాము. విదేశీ గడ్డపై మ్యాచ్‌లను గెలవడంలో మాకు సహాయపడతారని భావించే కొంతమం?ది ఆటగాళ్లను మేము ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నాము. ఎందకంటే అక్కడ గెలవడం మాకు ఎల్లప్పుడూ ఒక సవాలుగా ఉంటుంది. నేను బ్యాటింగ్‌కు వెళ్లినప్పుడు కేవలం బ్యాటర్‌గానే ఆలోచిస్తాను. నేను 3-4 ఏళ్ల వయసు నుంచి బ్యాటింగ్ చేస్తున్నాను. క్రీజులోకి వెళ్లిన ప్రతీసారి జట్టును గెలిపించడమే నా లక్ష్యంగా పెట్టుకుంటా. ఆస్ట్రేలియా పర్యటనకు సంబంధించి ఇంకా ఎలాంటి ప్రణాళికలు రచించలేదు. ఫ్లైట్‌లో కూడా ప్లాన్ చేసుకోవచ్చు నవ్వుతూ గిల్ పేర్కొన్నాడు.

# బీఎస్ఎన్ఎల్ 5జీ సేవలకు టీసీఎస్ సన్నద్ధం

ప్రభుత్వ టెలికాం కంపెనీ బీఎస్ఎన్ఎల్ ఇటీవల దేశవ్యాప్తంగా 4జీ సర్వీసులు ప్రారంభించిన నేపథ్యంలో అందుకు టెక్నాలజీ సపోర్ట్ అందించిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) 5జీ కనెక్టివిటీకి సిద్ధమవుతున్నట్లు తెలిపింది. దాంతో టెలికాం పరికరాల విభాగంలో టీసీఎస్ ఎదిగేందుకు ఇది ఎంతో తోడ్పడుతుందని పేర్కొంది. గ్లోబల్ టెలికాం కంపెనీలు ఇప్పటికే భారతదేశ టెలికాం రంగంపై ఆసక్తి చూపుతున్నాయని టీసీఎస్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ సమీర్ సక్సరియా చెప్పారు. ఈ సందర్భంగా సమీర్ మాట్లాడుతూ.. 'బీఎస్ఎన్ఎల్‌కు అందించిన టెక్నాలజీ మౌలిక సదుపాయాలు నాణ్యత పరంగా పరిశ్రమ బెంచ్‌మార్క్‌లను మించి ఉన్నాయి. భారత్‌తోపాటు ఇతర దేశాల్లో కంపెనీ ఈ విభాగంలో విస్తరించేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుంది. బీఎస్ఎన్ఎల్ తదుపరి కనెక్టివిటీ కార్యకలాపాల్లోనూ పాల్గొంటాం. బీఎస్ఎన్ఎల్ 4జీ ప్రాజెక్ట్‌ను విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా భారత్‌లో మాత్రమే కాకుండా 5జీ, ప్రపంచవ్యాప్తంగా 4జీ కోసం ఇలాంటి సర్వీస్ ఇంటిగ్రేషన్ ప్రాజెక్టులను చేపట్టడానికి కంపెనీ సిద్ధంగా ఉంది' అని చెప్పారు. బీఎస్ఎన్ఎల్ తన వినియోగదారుల కోసం ఇటీవల దేశవ్యాప్తంగా 4జీ కనెక్టివిటీని అందించేందుకు మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. దాంతో ఇటీవల ప్రధాని చేతుల మీదుగా దేశంలోని అన్ని టవర్ల పరిధిలో బీఎస్ఎన్ఎల్ 4జీని ప్రారంభించింది. గత మే నెలలో 18,685 సైట్లలో 4జీ మొబైల్ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడానికి రూ.2,903.22 కోట్ల ఆర్డర్‌ను అందుకున్నట్లు టీసీఎస్ గతంలో తెలిపింది.





# ఫిబ్రవరి నాటికి సావరీన్ ఏఐ నమూనా




### ఎలక్ట్రానిక్స్, ఐటీ కార్యదర్శి ఎస్ కృష్ణన్ వెల్లడి

భారతదేశపు సావరీన్ కృత్రిమ మేథ (ఏఐ) నమూనాపై కసరత్తు జరుగుతోందని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ కార్యదర్శి ఎస్ కృష్ణన్ తెలిపారు. ఫిబ్రవరిలో జరిగే ఏఐ ఇంపాక్ట్ సమిట్ నాటికి దీన్ని ఆవిష్కరించే అవకాశం ఉందని ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2025లో పాల్గొన్న సందర్భంగా ఆయన చెప్పారు. ఈ ఏడాది ఆఖరు నాటికి ఫౌండేషనల్ మోడల్ సిద్ధం కాగలదని కృష్ణన్ వివరించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 19, 20 తేదీల్లో ఏఐ ఇంపాక్ట్ సదస్సు రెండు రోజులపాటు జరగనుంది. ఏ దేశమైనా పూర్తిగా సొంత మౌలిక సదుపాయాలు, సిబ్బంది, వనరులతో రూపొందించే ఏఐ మోడల్‌ను సావరీన్ ఏఐ మోడల్‌గా వ్యవహరిస్తారు. కృత్రిమ మేథ ప్రభావాలను ప్రభుత్వం పరిశీలిస్తోందని, అందరూ పాలుపంచుకునేందుకు వీలుండే ప్లాట్‌ఫాంలను రూపొందించే ప్రయత్నాలు జరుగుతున్నాయని కృష్ణన్ చెప్పారు. ఏఐలోకి ఆలస్యంగా అడుగుపెట్టినప్పటికీ, 38,000 జీపీయూలతో (గ్రాఫిక్స్ ప్రాసెసింగ్) కంప్యూట్ మౌలిక సదుపాయాలను భారత్ వేగంగా పెంచుకుందని ఆయన పేర్కొన్నారు. భారత్ అవసరాలకు తగ్గట్లు, రంగాలవారీగా పనికొచ్చే చిన్న మోడల్స్ రూపకల్పనను ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుందని, ఇలాంటివి ఉత్పాదకతను పెంచుకునేందుకు సహాయకరంగా ఉంటాయని కృష్ణన్ వివరించారు. ఇండియా సెమీకండక్టర్ మిషన్ 2.0 కింద కీలక లక్ష్యాల్లో స్వదేశీ జీపీయూ రూపకల్పన కూడా ఒకటని ఆయన పేర్కొన్నారు.

# మ్యూజిక్ కోసం బీట్ బస్టర్స్ ఇవిగో బెస్ట్ గ్యాడ్జెట్స్




సంగీతం అంటే కేవలం వినిపించే గీతం కాదు, అది ఒక ఊరట, ఉల్లాసం, సంతోషం. మ్యూజిక్ లవర్స్ కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ గాడ్జెట్లు మీ సంగీత ప్రయాణాన్ని మరింత ఆనందభరితంగా మార్చగలవు. మీ తీరికవేళలను మరింత ఉల్లాసంగానూ మార్చగలవు.


### డీజే బాల్

బాల్ అంటే కేవలం ఆడుకోవడానికే మాత్రమే పరిమితం కాదు. ఇప్పుడు అదే బాల్ సంగీతం కూడా వినిపిస్తుంది. పేరు 'ఆడ్ బాల్'. ఈ బాల్‌ను కాస్త షేక్ చేస్తే డమ్ డమ్, తిప్పితే చిక్ చిక్, ఒక్కసారిగా విసిరేస్తే ఉష్ ఉష్! బంతి గాల్లో ఎగిరినా, మీ చెవుల్లో మాత్రం కిక్ ఇచ్చే మిక్స్ సాంగ్‌ని వినిపిస్తుంది. డీజే అవ్వాలని కలలు కనే వాళ్లకు, కానీ ఖరీదైన సెటప్ పెట్టలేనివాళ్లకు ఇది బెస్ట్ ఆప్షన్. పిల్లలకు సరదా ఆట వస్తువు, పెద్దలకు ఒత్తిడి తగ్గించే రిలాక్స్ టాయ్. నీటి చినుకులు పడినా ఇబ్బంది లేదు. జేబులో వేసుకుని ఎక్కడికైనా తీసుకెళ్లొచ్చు. బరువు కేవలం రెండు చాక్లెట్లు తిన్నంతే వంద గ్రాములు. యాప్ సాయంతో కనెక్ట్ చేసి, ముందే రికార్డు చేసిన పాటలను కూడా బంతితో కలిపి మిక్స్ చేయొచ్చు. ధర 99 డాలర్లు, అంటే రూ. 8,786.

### ఛోటా ప్యాకెట్ బడా ధమాకా!

చిన్నగా కనిపించే ఈ మ్యూజెన్ మినీ స్పీకర్ నిజంగా మినీ అని మోసపోకండి. చేతిలో పట్టుకునేంత చిన్నదైనా, సౌండ్ మాత్రం గది మొత్తం మారుమోగేలా మ్యాక్సీగా వినిపిస్తుంది. మెటల్ బాడీతో స్టయిలిష్ లుక్ దీని సొంతం. పసుపు, నీలం, ఆకుపచ్చ, గులాబీ, ఎరుపు ఏ రంగులో చూసినా క్యూట్ గిఫ్ట్‌లా అనిపిస్తుంది. పైగా లాన్యార్డ్‌తో వస్తుంది కాబట్టి బ్యాగ్‌కి, జీన్స్ కి తగిలించుకుని ఎక్కడికైనా తీసుకెళ్లొచ్చు. ఆఫీస్ టేబుల్‌పై పెట్టినా రెట్రో డెకార్‌లా మెరవడం ఖాయం. బ్లూటూత్ కనెక్టివిటీతో సులభంగా ఫోర్డ్ కి కనెక్ట్ చేసుకోవచ్చు. ఒక్కసారి చార్జ్ చేస్తే దాదాపు నిర్విరామంగా ఏడు గంటల పాటు పనిచేస్తుంది. వాల్యూమ్ పెంచడం, తగ్గించడం, ట్రాక్ మార్చడం అన్నీ ఒకే చేతితో చేసుకునేలా బటన్స్ కూడా ఉంటాయి. త్రీ వాట్స్ పవర్ సౌండ్ క్వాలిటీతో క్లియర్ హైఫై సౌండ్ ఇస్తుంది. ధర 59 డాలర్లు దాదాపు రూ. 5,236.

### పార్టీకి నవ్వుల ప్యాకెట్



ఒక పార్టీకి కావాల్సింది నవ్వులు, సవాళ్లు, కొంచెం గందరగోళం. అచ్చం అలాంటి ఆలోచనతో వచ్చిందే ఈ 'మిస్ అండర్‌స్టాడింగ్ సాంగ్స్' గేమ్. ఇందులోని 300 కార్డుల్లో ప్రతి ఒక్కటి వింతగా, సరదాగా తప్పుగా వినిపించే లిరిక్స్‌తో నిండిపోయి ఉంటుంది. ఆ కార్డులోని లిరిక్స్ చదివినపుడు నవ్వకుండా ఉండలేరు. కాని, అవి ఒక పాపులర్ పాటకు సంబంధించిన క్లూస్. ఈ ఆటలో రెండు నుంచి ఎనిమిది మంది కలిసి ఆ లిరిక్స్ నిజంగా ఏ పాట నుండి వచ్చిందో గుర్తించేందుకు పోటీ పడతారు. ఒకే గేమ్ రూమ్‌లో, స్నేహితులతో చక్కగా నవ్వుతూ ఆడవచ్చు, ఎలాంటి సందర్భానికైనా సరిపోయే సరదా గేమ్ ఇది. కాలేజ్ డార్మ్ నైట్, హ్యాపీ అవర్, బ్యాచిలర్ పార్టీ ఏ సందర్భంలోనైనా ఇది ఉల్లాస వాతావరణాన్ని సృష్టిస్తుంది. ధర 18 డాలర్లు. రూ. 1,597.

# అసాంక్రమిక వ్యాధులతో ముప్పే

## వాటితో పెరుగుతున్న మరణాలు, తీవ్ర వ్యాధులు
## ఆయుర్దాయం పెరిగినా తగ్గని ఎన్‌సీడీల బెడద
## లాన్సెట్ తాజా అధ్యయనంలో ఆసక్తికర విశేషాలు

అసాంక్రమిక వ్యాధులు మానవాళి బతుకును భారంగా మారుస్తున్నాయి. జీవన నాణ్యతను దెబ్బతీస్తున్నాయి. అకాల మరణాలపాలు చేస్తున్నాయి. మనుషులను రోగ పీడితులుగా, విగత జీవులుగా మార్చటంలో అసాంక్రమిక వ్యాధుల (ఎన్‌సీడీలు) పాత్ర మూడింట రెండు వంతులని గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజ్ (జీబీడీ) తాజా అధ్యయనం వెల్లడించింది. 1990లలో ప్రపంచ ప్రజల మధ్యస్థ ఆయుర్దాయం (మీన్ ఏజ్) 46.8 ఏళ్లు. 2023 నాటికి అది 63.4 ఏళ్లకు పెరిగింది. ఇది మానవ జాతి సాధించిన గొప్ప విజయాల్లో అత్యంత ప్రధానమైనది. అయినప్పటికీ హార్ట్ స్ట్రోక్, టైప్ 2 మధుమేహం, ఐహెచ్‌డీ (గుండెకు తగినంత రక్తం అందకపోవటాన్ని ఇస్కీమిక్ గుండె వ్యాధి అంటారు) వంటి అసాంక్రమిక వ్యాధుల బారిన పడిన మనుషుల్లో మూడింట రెండొంతుల మంది చనిపోవటమో, తీవ్రంగా జబ్బుపడి జీవన నాణ్యతను కోల్పోవటమో జరుగుతోంది. అంతర్జాతీయ మెడికల్ జర్నల్ లాన్సెట్ తాజా సంచికలో ప్రచురితమైన గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజ్ (జీబీడీ) అధ్యయనం రోగగ్రస్త జీవన నష్టాల తీవ్రతను తెలిపే ఆసక్తికరమైన వివరాలను వెల్లడించింది. వాటిలో మార్పు తేగలిగితే..: పురుషుల మధ్యస్థ ఆయుర్దాయం 45.4 ఏళ్ల నుంచి 61.2 ఏళ్లకు, మహిళల ఆయుర్దాయం 48.5 నుంచి 65.9 ఏళ్లకు పెరిగింది. రక్తంలో అధిక చక్కెర స్థాయిలు, అధిక బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) వంటి కొన్ని ప్రధాన ఆరోగ్య సూచికల్లో మార్పు తేగలిగితే సగానికి సగం అకాల మరణాలు, రోగగ్రస్త జీవనం నుంచి మనుషులను రక్షించవచ్చని పరిశోధకుల అంచనా. భారీగా తగ్గిన జీవన నష్టం..: అకాల మరణం వల్ల కోల్పోయిన సంవత్సరాలను 'జీవిత నష్ట సంవత్సరాలు (ఇయర్స్ ఆఫ్ లైఫ్ లాస్ట్-వైఎల్ఎల్)' పేరిట గణాంక శాస్త్రవేత్తలు లెక్కిస్తారు. శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, టీబీ, పౌష్టికాహార లోపాలు, ఇతర సాంక్రమిక వ్యాధుల వల్ల సంభవించే అకాల మరణాలు గత 30 ఏళ్లలో గణనీయంగా తగ్గాయని పరిశోధకులు తెలిపారు.

### 5 ఏళ్లలోపు పిల్లలే!

2023లో ప్రపంచవ్యాప్తంగా 6.01 కోట్ల మంది మృత్యువాతపడ్డారు. అందులో 46.7 లక్షల మంది ఐదేళ్ల లోపు పిల్లలు! 1950 తర్వాత జనాభా సంఖ్య, వృద్ధుల శాతం పెరుగుతున్న నేపథ్యంలో 1950%-%2023 మధ్య కాలంలో ప్రపంచ సగటు మరణాల సంఖ్య 35.2% పెరిగింది. అయితే, ఇదే కాలంలో ప్రపంచవ్యాప్తంగా ప్రాంతాలు, వయసుల వ్యత్యాసాలను ప్రామాణీకరించి శాస్త్రీయంగా విశ్లేషించి చూస్తే.. మరణాల రేటు 66.6% తగ్గటం శుభపరిణామమని ఈ అధ్యయనం వెల్లడించింది.

### 12.6% తగ్గిన వ్యాధుల భారం


ప్రపంచవ్యాప్తంగా 204 దేశాల్లో ప్రజలను వయసు, లింగం, సకల వ్యాధి కారక మరణాలు, ఆయుర్దాయం తదితర అంశాలను పరిశీలిస్తే గతంలో కన్నా ఆరోగ్యస్థితి మెరుగ్గానే ఉందని ఈ అధ్యయనం పేర్కొంది. వయసు- ప్రామాణిక వైకల్యం సర్దుబాటు చేసిన జీవిత సంవత్సరం (డిజ్జ అబిలిటీ అడ్జస్టెడ్ లైఫ్ ఇయర్-డాలీ) రేటు అనేది యావత్ జనాభాపై ఉన్న వ్యాధి భారాన్ని లెక్కించడానికి ఉపయోగపడే ఒక కొలబద్ద. వేర్వేరు దేశాలు, ప్రాంతాల్లో భిన్న వయస్కులతో కూడిన జనాభా ఉంటారు. వారి అందరిపై గల వ్యాధుల భారాన్ని సముచితంగా పోల్చి విశ్లేషించే క్రమంలో ఎదురయ్యే వ్యత్యాసాలను గణాంకపరంగా సర్దుబాటు చేయటానికి ఉపయోగపడే సంవత్సరాల సంఖ్యను 'డాలీ'లలో లెక్కిస్తారు. 2010%-%2023 మధ్యలో వ్యాధుల భారం 12.6% డాలీల మేరకు తగ్గాయని అధ్యయనం పేర్కొంది.

### పెరిగిన మానసిక రుగ్మతలు

మానసిక రుగ్మతలు ముఖ్యంగా మనో వ్యాకులత, కుంగుబాటు వంటివి 2010 తర్వాత భారీగా పెరిగాయని ఈ అధ్యయనం తెలిపింది. వ్యాధుల భారాన్ని పెంచుతున్న 26 అంశాల్లో సిర్రోసిస్, క్రానిక్ లివర్ డిసీజ్, అల్జీమర్స్ (మతిమరుపు) వంటివి ఉన్నాయి. 2023లో గుర్తించిన అత్యధిక హెల్త్ రిస్క్ ఫ్యాక్టర్లలో ఉన్న కొన్ని ప్రధానాంశాలు.. అధిక రక్తపోటు, గాలిలో అధికంగా ఉండే సూక్ష్మ కణాలు, అధిక గ్లూకోజ్, ధూమపానం, అధిక బీఎంఐ, తక్కువ బరువు ఉండే శిశు జననాలు, నెలలు నిండకముందు జన్మించే పిల్లల సంఖ్య.

### నివారించదగిన జబ్బులపై దృష్టి

యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ స్కూల్ ఆఫ్ మెడిసిన్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మెట్రిక్స్ అండ్ ఎవాల్యుయేషన్(ఐహెచ్ఎంఈ) డైరెక్టర్ డాక్టర్ క్రిస్టోఫర్ ముర్రేతో పాటు మరో 16,500 మంది శాస్త్రవేత్తలు, పరిశోధకులు ఈ అధ్యయనం చేశారు. పెరుగుతున్న వయోవృద్ధుల సంఖ్య, పుట్టుకొస్తున్న కొత్త సమస్యలు ప్రపంచ ఆరోగ్య సవాళ్లుగా మారుతున్నాయని ముర్రే వ్యాఖ్యానించారు. ప్రపంచ జనాభాపై జబ్బుల భారం గురించి తాజా అధ్యయనం వెల్లడించిన వాస్తవ గణాంకాలు పాలకులకు మేలైన ప్రజారోగ్య విధానాల రూపకల్పనకు మేలుకొలుపు కావాలన్నారు.



NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .